# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 294, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 06- జనవరి - 2025


## న్యూజిలాండ్ వీసా కొత్త రూల్స్ ఇవే..



### న్యూజిలాండ్ వీసా నిబంధనల్లో మార్పులు

నేషనల్ డెస్క్: అమెరికా వీసా నిబంధనలలో మార్పులు ప్రకటించిన అనంతరం.. న్యూజిలాండ్ కూడా అదే బాటలో వీసాలో మార్పులు చేసింది. ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి మాత్రమే కాకుండా.. కీలక ఆందోళనలను పరిష్కరించడానికి, న్యూజిలాండ్ తన వీసా.. ఉపాధి అవసరాలకు అనేక మార్పులను ప్రకటించింది. న్యూజిలాండ్ వీసాలోని మార్పులలో ఎంప్లాయర్ వర్క్ వీసా మిగతా 2లో..

## శీతాకాల తుపాను తీవ్రం.. అమెరికా హై అలర్ట్

నేషనల్ డెస్క్: అగ్రరాజ్యం అమెరికాను శీతాకాల తుపాను భయకంపితులను చేస్తోంది. సుమారు పది



లక్షల మంది అమెరికన్లు భారీ శీతాకాలపు తుఫానుకు ప్రభావితమయ్యారు. ఈ తుపాను కారణంగా ఈ దశాబ్దంలో అత్యంత భారీ హిమపాతం, అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.మధ్యఅమెరికాను తాకిన ఈ తుఫాను మరో రెండు రోజుల్లో తూర్పు దిశగా కదులుతుందని నేషనల్ వెదర్ సర్వీస్ (ఎన్‌డబ్ల్యుఎస్) తెలిపింది. ఈ నేపథ్యంలో కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. మిగతా 2లో..

## శిక్ష పడ్డ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లోకి..



### అమెరికా చరిత్రలో ట్రంప్ 'రికార్డు'

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్ట్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ మిగతా 2లో..

## విశాఖలో ప్రధాని పర్యటన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన నారా లోకేశ్

- ఈ నెల 8న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీ
- విశాఖలో పర్యటన
- ఎన్నికల తర్వాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న ప్రధాని
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం
- విశాఖ కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించిన మంత్రి నారా లోకేశ్



**అమరావతి,:** ఏపీలో కూటమి విజయం సాధించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారు. ఈ నెల 8న మోదీ విశాఖలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో, ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు విశాఖకు వెళ్లారు. మోదీ పర్యటన ఏర్పాట్లను లోకేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఆయన వెంట మంత్రులు అచ్చెన్నాయుడు, డోలా బాలవీరాంజనేయస్వామి, మిగతా 2లో..

## ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదల పై బిగ్ అప్డేట్..!!




**అమరావతి,:** ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చి ఏడు నెలల పాలన పూర్తి చేసుకుంటున్న ప్రభుత్వం ప్రాధాన్యత అంశాల పైన ఫోకస్ చేసింది. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో సంక్షేమ పథకాల అమలు పైన చర్చించింది. అదే సమయంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్?మెంట్ నిధుల పైనా చర్చ జరిగింది. తొలి విడతగా కొంత మేర నిధులు చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సంక్రాంతి వేళ ఈ నిధులు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్?మెంట్ విధానంలో అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు చేసింది. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులు జమ చేసేవారు. ఇప్పుడు నేరుగా కాలేజీ యాజమాన్యాలకే ప్రభుత్వం మిగతా 2లో..

## జగన్ జిల్లా టూర్లకు ఆదిలోనే బ్రేకులు...



**అమరావతి,:** తాను వచ్చి క్యాడర్ కి ధైర్యం చెబుతాను భరోసా కల్పిస్తామని వారితోనే ఉంటానని ఆయన ప్రకటించారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాల యాత్రకు శ్రీకారం చుడతానని దాదాపు నెల రోజుల క్రితం పార్టీ సమావేశాలలో చెప్పడం జరిగింది. తాను వచ్చి క్యాడర్ కి ధైర్యం చెబుతాను భరోసా కల్పిస్తామని వారితోనే ఉంటానని ఆయన ప్రకటించారు. అంతే కాదు ప్రతీ బుధ గురువారం రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలో ఉండి క్యాడర్ ని పూర్తి స్థాయిలో కలుస్తాను అని వారి నుండి అభిప్రాయాలు సేకరించడం ద్వారా మిగతా 2లో..

## హైడ్రా దూకుడు..




### ఐదంస్తుల అపార్ట్‌మెంట్ నేలమట్టం

- గతేడాదే యజమానికి నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసీ
- ప్రధాన రహదారికి పక్కనే అక్రమంగా నిర్మించినట్లు తేల్చిన హైడ్రా
- ఆదివారం ఉదయం బుల్డోజర్లతో బిల్డింగ్ కూల్చివేత షురూ

హైదరాబాద్, : అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను కాపాడడమే లక్ష్యంగా

## ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్ రెడ్డి

- సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం
- గ్రూప్-1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం
- ఏడాది కాలంలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడి
- దేశంలోనే ఇదొక రికార్డు అని స్పష్టీకరణ




హైదరాబాద్: సివిల్స్ మెయిన్స్ అర్హులైన ప్రతీ అభ్యర్థి టాప్ ర్యాంక్ తెచ్చుకుని తెలంగాణకు పనిచేయాలని కోరకుంటున్నట్టు సీఎం రేవంత్ తెలిపారు. ఈ క్రమంలో సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం

## కాశీలోనూ కుంభమేళా ఉత్సాహం.. పోటెత్తనున్న భక్తులు




### జనవరి 13 నుంచి మహాకుంభమేళా

### 2024 జనవరి 13 నుండి ఫిబ్రవరి 12 వరకూ

### విశ్వనాథుని ఐదు హారతులతో కూడా మార్పులు

**న్యూఢిల్లీ,:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి మహాకుంభమేళా జరగనుంది. ఇప్పుడు కుంభమేళా ఉత్సాహం వారణాసి(కాశీ)లోనూ కనిపిస్తోంది. కుంభమేళాకు తరలివచ్చే భక్తులు తప్పక వారణాసికి కూడా వస్తారని స్థానిక అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు ఏర్పాట్లు చేస్తున్నారు. కుంభమేళా కు వచ్చే లక్షలాది మంది యాత్రికులు సంగమ స్నానం ముగించుకున్నాక నేరుగా వారణాసికి వచ్చి, గంగలో స్నానం చేసి విశ్వనాథుని దర్శనం చేసుకుంటారు.

## కేసీఆర్ కు బిగిస్తున్న ఉచ్చు రేవంత్ టీం కీలక నిర్ణయం..!!



**హైదరాబాద్, :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విషయంలో ఏం జరగబోతోంది. కేసీఆర్ హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. దీని పైన ఇప్పటికే జస్టిస్ లోకూర్ నివేదిక అందింది. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. న్యాయ నిపుణుల పరిశీలనకు పంపించి, తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. దీంతో.. త్వరలోనే కేసీఆర్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకునే వకాశం కనిపిస్తోంది. కేసీఆర్ హయాంలో జరిగిన విద్యుత్తు ఒప్పందాలు, ప్లాంట్ల నిర్మాణంలో తప్పిదాలపై విచారణ జరిపిన జస్టిస్ మద న్ బి లోకూర్ కమిషన్ నివేదిక పై తాజాగా మంత్రివర్గంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ అంశం పైన మంత్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. న్యాయ నిపుణుల పరిశీలనకు పంపించి, తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. ఈ వ్యవహారాల్లో కేసీఆర్ తో పాటుగా మిగతా 2లో..

## 'శీష్‌మహాల్' కోసం పెట్టిన ఖర్చులు చూస్తే మీకు కళ్లు బైర్లు కమ్ముతాయ్




ఢిల్లీ : కోవిడ్-19 సమయంలో ఢిల్లీ ప్రజలు బాధపడుతుంటే.. కేజ్రీవాల్ మాత్రం శీష్‌మహల్‌ను నిర్మించుకునే పనిలో నిమగ్నమయ్యారు. శీష్‌మహల్ కోసం పెట్టిన ఖర్చు చూస్తుంటే కళ్లు బైర్లు కమ్ముతాయి. ప్రజల సంక్షేమం కంటే ఆయనకు విలాసాలు కావాల్సి వచ్చిందంటూ ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్‌నమోభారత్‌కారిడార్ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం మోదీ ప్రసంగించారు. మోదీ మాట్లాడుతూ..'ఆప్ ప్రభుత్వం 10 ఏళ్లను వృధా చేసింది. భారత్ ఆకాంక్షలు నెరవేరాలంటే ఢిల్లీ అభివృద్ధి అవసరం.అది బీజేపీతోనే సాధ్యం. ఢిల్లీ ప్రజలకు

## తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే వెంటనే వస్తానన్న రాహుల్ గాంధీ ఎక్కడ....

- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల పరిస్థితి ఏంటీ..?
- కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, కుట్ర అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్త
- అధికార పీఠం మీద కూర్చొని చేతకాని మాటలు చెప్తారా..
- ఆనాడు రైతు బంధు కింద రూ.10 వేలు ఇస్తే బిచ్చం అన్నారు
- తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్




హైదరాబాద్: ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆనాడు రైతు బంధు కింద రూ.10 వేలు ఇస్తే బిచ్చం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే.. వెంటనే వస్తానని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. రాహుల్ గాంధీ ఎక్కడున్నారంటూ ప్రశ్నించారు. రైతులు కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ క్షమించరని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మోసం చేస్తుంటే రాహుల్ గాంధీ ఎక్కడున్నారంటూ మండిపడ్డారు. మిగతా 2లో..

శుభోదయం
సోమవారం - 06 - జనవరి - 2025

# న్యూజిలాండ్ వీసా కొత్త రూల్స్ ఇవే..

## మొదటి పేజీ తరువాయి

కీలక ఆందోళనలను పరిష్కరించడానికి, న్యూజిలాండ్ తన వీసా.. ఉపాధి అవసరాలకు అనేక మార్పులను ప్రకటించింది. న్యూజిలాండ్ వీసాలోని మార్పులలో ఎంప్లాయర్ వర్క్ వీసా , స్పెసిఫిక్ పర్పస్ వర్క్ వీసా పాత్రల కోసం వేతన పరిమితులను తొలగించడం, వలసదారులకు అనుభవ అవసరాన్ని తగ్గించడంతో పాటు.. కార్మికుల కోసం కొత్త మార్గాలను పరిచయం చేయడం వంటివి ఉన్నాయి

న్యూజిలాండ్ వీసా నిబంధనల్లో మార్పులు

ఎంప్లాయర్ వర్క్ వీసా హోల్డర్లు తమ పిల్లలను న్యూజిలాండ్‌కు తీసుకురావాలనుకుంటే.. వారు ఏడాదికి సుమారు రూ. 25 లక్షల కంటే ఎక్కువ సంపాదించాలి. ఈ ఆదాయ పరిమితి 2019 నుండి మారలేదు. ఎందుకంటే వలస వచ్చిన కుటుంబాలు ఆర్థికంగా బాగా జీవించడానికి దీనిని ప్రవేశపెట్టారు. దేశంలో కార్మికుల కొరతను తగ్గించడానికి, వలసదారుల వర్క్ ఎక్స్‌పీరియన్స్‌ను 3 సంవత్సరాల నుంచి 2 సంవత్సరాలకు తగ్గించారు. ఈ కొత్త రూల్ మరింత మంది ఉద్యోగాల కోసం.. న్యూజిలాండ్ వెళ్ళడానికి సహాయపడుతుంది. న్యూజిలాండ్ కాలానుగుణ కార్మికుల కోసం రెండు కొత్త మార్గాలను ప్రవేశపెట్టింది. ఎక్స్‌పీరియన్స్ కలిగిన కార్మికులకు మల్టీ-ఎంట్రీ వీసా మూడు సంవత్సరాల పాటు అందుబాటులో ఉంటుంది. అయితే తక్కువ నైపుణ్యం కలిగిన కార్మికులకు ఏడు నెలల పాటు సింగిల్ ఎంట్రీ వీసా అందుబాటులో ఉంటుంది. ఆస్ట్రేలియన్ - న్యూజిలాండ్ స్టాండర్డ్ క్లాసిఫికేషన్ ఆఫ్ అక్యుపేషన్స్ స్కిల్ లెవల్స్ 4 లేదా 5 కింద పరిగణించే ఉద్యోగాలను పొందడానికి.. ఉద్యోగులు రెండేళ్ల ముందు వీసా నుంచి మూడు సంవత్సరాల వర్క్ వీసాను పొందుతారు. ప్రస్తుతం ఈ ఉద్యోగాల్లో ఉన్నవారు మరో సంవత్సరం పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 2025 నుంచి.. ఏదైనా ఇతర పని లేదా స్టూడెంట్ వీసాల నుంచి ఎంప్లాయర్ వర్క్ వీసా కి మారాలనుకునే వారికి మధ్యంతర ఉద్యోగ హక్కులు ఇవ్వబడతాయి. ఉపాధిలో ఉండేందుకు తమ కొత్త వీసాల ఆమోదం కోసం చూస్తున్న వలసదారులకు ఇది సహాయం చేస్తుంది.

# శీతాకాల తుపాను తీవ్రం.. అమెరికా హై అలర్ట్

## మొదటి పేజీ తరువాయి

మధ్యఅమెరికాను తాకిన ఈ తుఫాను మరో రెండు రోజుల్లో తూర్పు దిశగా కదులుతుందని నేషనల్ వెదర్ సర్వీస్ (ఎన్‌డబ్ల్యుఎస్) తెలిపింది. ఈ నేపథ్యంలో కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. మిసిసిపీ, ఫ్లోరిడాతో సహా ప్రాంతాల్లో తీవ్రమైన చలి గాలులు వీస్తున్నాయి. ఈ తుపాను కారణంగా అమెరికాలోని కొన్ని ప్రాంతాలకు ముప్పు పొంచివుందని ఎన్‌డబ్ల్యుఎస్ పేర్కొంది. ఆర్కిటిక్ చుట్టూ ప్రసరించే చల్లటి గాలితో కూడిన పోలార్ వోర్టెక్స్ వల్ల ఈ విపరీత వాతావరణం ఏర్పడుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ దశాబ్దంలో సంభవించిన అత్యంత భారీ హిమపాతం ఇదేనని నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. ఇది 2011 తరువాత అమెరికాలో అత్యంత శీతల జనవరిగా పేర్కొంది. చారిత్రక సగటు కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు ఒక వారం పాటు కొనసాగనున్నాయని పేర్కొంది. ఆదివారం సాయంత్రానికి తుఫాను వచ్చే అవకాశం ఉన్న తూర్పు తీరంలో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగనున్నాయి. ఎన్‌డబ్ల్యుఎస్ తెలిపిన వివరాల ప్రకారం సెంట్రల్ అమెరికాలో ఆదివారం తుపాను కారణంగా జనజీవనానికి ఆటంకాలు ఏర్పాడతాయి. పలు చోట్లు రోడ్లను మూసివేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. కాన్సాస్, ఇండియానా లోని కొన్ని ప్రాంతాల్లో కనీసం 8 ఇంచుల మేరకు మంచు కురిసే అవకాశాలున్నాయి. మిడ్‌వెస్ట్‌లోని కొన్ని ప్రాంతాల్లో మంచు తుఫానులు తలెత్తే అవకాశం ఉంది. మిస్సోరీ, ఇల్లినాయిస్, కెంటుకీ, వెస్ట్ వర్జీనియా ప్రాంతాలలో భారీగా మంచు కురిసే అవకాశం ఉంది.

# శిక్ష పడ్డ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లోకి..

## మొదటి పేజీ తరువాయి

పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హువాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 20న ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండగా, 10వ తేదీన ఆయనకు శిక్ష విధిస్తామని మర్చన్ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన జైలు శిక్ష అనుభవించకుండా, జరిమానా చెల్లించకుండా అన్ కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేస్తామని జడ్జి తెలిపారు. శృంగార తార స్మార్టీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారని ఆరోపణలు వచ్చాయి. 2016 ఎన్నికల్లో ఆమె దీనిపై నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారన్నది ఆరోపణ.

# హైడ్రా దూకుడు..

**హైదరాబాద్, :** అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను కాపాడడమే లక్ష్యంగా తీసుకొచ్చిన హైడ్రా.. మళ్లీ దూకుడు మొదలుపెట్టింది. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక వెంటనే హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే హైడ్రా వందలాది కట్టడాలను నేలమట్టం చేసింది. అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. తాజాగా.. తన పనిని మరోసారి ప్రారంభించింది. ఇప్పటివరకు ఆక్రమణకు గురైన మీరాలం, బమ్ రుక్ ఉద్ దౌలా, మాదాపూర్ తమ్మిడికుంట వంటి ఎనిమిది చెరువులు, 12 పార్కుల భూములను హైడ్రా కాపాడింది. అలాగే.. ఆయా చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన కట్టడాలను కూల్చింది. ఆ స్థలాలను విముక్తి కల్పించింది. అలాగే.. రాయదుర్గం పరిధిలని ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో నిర్మించిన ఇళ్లను, దుకాణాలను సైతం తొలగించింది. తాజాగా.. శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన భారీ అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో 684 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అపార్ట్‌మెంటును నిర్మించారు. ప్రస్తుతం ఇంకా ఇది నిర్మాణ దశలోనే ఉంది. దాదాపు చివరి దశలో ఉంది. ఈ అపార్ట్‌మెంట్ అక్రమంగా నిర్మిస్తున్నారంటూ స్థానికుల నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. హైకోర్టు, జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసినా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నాయంటూ స్థానికులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు అయ్యప్ప సొసైటీని సందర్శించారు. 100 ఫీట్ రోడ్డు పక్కనే నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ నిర్మాణం అక్రమమని తేల్చారు. హైకోర్టు ఆదేశాలు, జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను సైతం బిల్డర్ బేఖాతర్ చేశాడని తేలింది. సెల్లార్‌తోపాటు జీ ప్లస్ 5 అంతస్తులు కలిగిన ఈ భవనం అక్రమ నిర్మాణం అంటూ 2024 ఫిబ్రవరిలోనే నిర్ధారించారు. అయినా బిల్డర్ పట్టించుకోకుండా నిర్మిస్తూనే ఉన్నాడు. దానిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా ఆదేశించింది. జూన్‌లో జీహెచ్ఎంసీ మరోసారి నోటీసులు పంపింది. అయినా బిల్డర్ పట్టించుకోలేదు. దీంతో హైడ్రా రంగ ప్రవేశం చేసింది. స్వయంగా రంగనాథ్ వచ్చి చూశారు. అక్రమ నిర్మాణమే అని నిర్ధారించుకున్న తరువాత ఈ ఉదయం నుంచి కూల్చివేత పనులు ప్రారంభించారు.

# కాశీలోనూ కుంభమేళా ఉత్సాహం.. పోటెత్తనున్న భక్తులు

## మొదటి పేజీ తరువాయి

కుంభమేళా కు వచ్చే లక్షలాది మంది యాత్రికులు సంగమ స్నానం ముగించుకున్నాక నేరుగా వారణాసికి వచ్చి, గంగలో స్నానం చేసి విశ్వనాథుని దర్శనం చేసుకుంటారు. ఈ విధంగా చూస్తే కుంభమేళా సందర్భంగా కాశీకి వచ్చే యాత్రికుల సంఖ్య కూడా భారీగానే ఉంటుంది. కుంభమేళా రోజుల్లో విశ్వనాథుని దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాశీ విశ్వనాథ్ ట్రస్ట్ స్వామివారి దర్శన సమయాల్లో మార్పులు చేసింది. 2024 జనవరి 13 నుండి ఫిబ్రవరి 12 వరకూ విశ్వనాథుని ఐదు హారతులతో కూడా మార్పులు చేసింది. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు సాధారణ రోజులలో మంగళ హారతి సమయం తెల్లవారుజాము 2.45, భోగ్ హారతి ఉదయం 11.35, సప్తఋషి హారతి రాత్రి 7.00, శృంగర్-భోగ్ హారతి రాత్రి 8.45, శయన హారతి రాత్రి 8.45కు నిర్వహించనున్నారు. మహా కుంభమేళా సమయంలో అంటే జనవరి 20, 27, ఫిబ్రవరి 3, 10, 17, 24 తేదీలలో శృంగార-భోగ్ హారతి రాత్రి 9 గంటలకు, శయన హారతి రాత్రి 10.45 గంటలకు నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాశీ విశ్వనాథ్ ధామ్ లో పౌర్ణమి రోజు ఇచ్చే హారతి వేళల్లోనూ మార్పులు చేశారు. జనవరి 13, ఫిబ్రవరి 12 తేదీలలో బాబా విశ్వనాథుని సప్తఋషి హారతి సాయంత్రం 6.15 గంటలకు ప్రారంభమవుతుంది, శృంగార-భోగ్ హారతి సాయంత్రం 6.15 గంటలకు, తిరిగి రాత్రి 8 గంటలకు జరుగుతుంది. మంగళ హారతి, మధ్యాహ్న భోగ్ హారతి, శయన హారతి సమయాలలో ఎటువంటి మార్పులు ఉండబోవు. మహాకుంభమేళా.. మహాశివరాత్రి (ఫిబ్రవరి 26)తో ముగియనుంది. ఆ రోజున విశ్వనాథుని దర్శనం, పూజల కోసం నాగా సాధువులు, అఖాడాలే కాకుండా పెద్ద సంఖ్యలో భక్తులు కూడా తరలి వస్తారు. ఆ రోజున తెల్లవారుజామున 2.15 గంటలకు ఆలయ తలుపులు తెరుస్తారు. మధ్యాహ్నం జరిగే భోగ్ హారతి 11.35 గంటలకు ప్రారంభమై 12.35 వరకు కొనసాగనుంది. మహాశివరాత్రి నాటి రాత్రి 11 గంటల నుంచి ఉదయం 6.30 గంటల వరకు నాలుగు గంటలపాటు హారతి కార్యక్రమం ఉంటుంది.

# కేసీఆర్ కు బిగిస్తున్న ఉచ్చు -రేవంత్ టీం కీలక నిర్ణయం..!!

న్యాయ నిపుణుల పరిశీలనకు పంపించి, తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. ఈ వ్యవహారాల్లో కేసీఆర్ తో పాటుగా ఎవరెవరి భాగస్వామ్యం ఉందో గుర్తించి చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. విద్యుత్తు నిర్ణయాలపై విచారణ కమిషన్ వేయాలనే నిర్ణయం శాసన సభలో తీసుకున్నారు. దీంతో, ఇప్పుడు ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలా .. లేక, కేసు నమోదు చేయాలా అనే అంశం పైన చర్చ జరుగినట్లు తెలుస్తోంది. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా రాష్ట్రానికి నష్టం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. కాలంచెల్లిన టెక్నాలజీతో కట్టిన భద్రాద్రి పవర్ ప్లాంట్‌తో రానున్న 25 ఏళ్లకాలంలో రూ.9 వేల కోట్ల దాకా భారం పడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే విధంగా చత్తీస్ ఘడ్ తో చేసుకున్న ఒప్పందం కారణంగా రూ 3,642 కోట్ల మేర నష్టం జరిగినట్లు గుర్తించారు. అదే విధంగా ఓపెన్ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్ల కారణంగా రూ 2 వేల కోట్ల నష్టం జరిగిందని భావిస్తున్నారు. చత్తీస్ ఘడ్ కు సకాలంలో చెల్లింపులు చేయని కారణంగా లేట్‌పేమెంట్ కింద రూ.750 కోట్ల మేర చెల్లింపులు చేస్తున్నారని అధికారులు నివేదించారు. చత్తీస్ ఘడ్ కరెంట్‌తో రూ.3385 కోట్ల మేర భారం పడిందని కమిషన్ ఇచ్చిన నివేదికపైనా మంత్రివర్గం చర్చించినట్లు తెలుస్తోంది. మరో వెయ్యి మెగావాట్ల కారిడార్‌ను రద్దు చేసుకున్నందు కు నష్టపరిహారం కింద రూ.261 కోట్లు చెల్లించాలని పవర్‌గ్రిడ్ నోటీసు ఇవ్వడం పైనా చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, మంత్రివర్గ సమావేశంలో ఈ నివేదిక పైన ఎక్కువ సేపు చర్చ జరిగింది. మంత్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. అయితే, పూర్తిగా చర్చించిన తరువాత .. న్యాయ పరంగా సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్ రెడ్డి

## మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికైన వారికి రూ.లక్ష చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభయహస్తం చెక్కుల పంపిణీ జరిగింది. సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ మెయిన్స్ అర్హత సాధించిన 20 మందికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఉపాధి, ఉద్యోగాల కోసమే తెలంగాణ సాధించుకున్నాం. ఇందుకోసమే యువత తెలంగాణ ఉద్యమంలో పాల్గొంది. ఉమ్మడి రాష్ట్రంలో కంటే తెలంగాణలోనే ఎక్కువ అన్యాయం జరిగిందనే పరిస్థితి ఏర్పడింది.



గత ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయలేదు. తెలంగాణ యువత సహకారంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా మారింది. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు. అభ్యర్థులు టాప్ ర్యాంకులో వచ్చి తెలంగాణకు పనిచేస్తే బాగుంటుంది. వెనుకబడిన రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది సివిల్స్‌కు వెళ్తున్నారు. సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఎప్పుడు పోటీ పరీక్షలు పెడతారో తెలియని పరిస్థితి ఉండేది. చిక్కుముడులు విప్పుతూ ఉద్యోగాలు ఇస్తున్నాం. మా ప్రయత్నాన్ని గమనించండి. రాష్ట్రంలో 14 ఏళ్లుగా గ్రూప్-1 నియామకాలు లేవు. 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నాం అని చెప్పుకొచ్చారు.

# తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే వెంటనే వస్తానన్న రాహుల్ గాంధీ ఎక్కడ....

## మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మోసం చేస్తుంటే రాహుల్ గాంధీ ఎక్కడున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలపై నిలదీస్తే దివాళా కోరు మాటలు చెబుతున్నారు. దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రం అప్పులపాలైందని అధికారంలోకి రాగానే ప్రచారం చేస్తున్నారు. వందరోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తామని మోసం చేశారు. మంత్రులు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అవాస్తవాలు చెబుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగాలేదని కేటీఆర్ఎద్దేవా చేశారు.

420 హామీల పరిస్థితి ఏంటీ..?

హామీలు అమలు చేయమంటే తప్పుడు కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల పరిస్థితి ఏంటీ..? ఎవరిని మోసం చేయడానికి ఇన్ని హామీలిచ్చారో చెప్పాలని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చెడగొట్టింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని.. విధ్వంసకరమైన ఆలోచనలతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదేలైందన్నారు.



కాంగ్రెస్ ఏడాదిలో రూ.లక్షా 38 వేల కోట్ల అప్పులు చేసింది. కేసీఆర్ ప్రభుత్వం అప్పులు చేస్తే అభివృద్ధి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులతో ఏం అభివృద్ధి చేసిందని.. . అప్పులు తెచ్చిన డబ్బులు మూటలుగా పోతున్నాయా..? అని ప్రశ్నించారు. కొత్త పెట్టుబడులు రావడం లేదు.. ఉన్న కంపెనీలు పోతున్నాయి. వాస్తవాలు స్పష్టంగా కనిపిస్తుంటే ఇలా అబద్దాలు చెప్పవచ్చా అని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఉద్యోగుల పీఆర్సీ, డీఏ ఎగ్గొట్టేందుకు అబద్దపు లెక్కలు చెబుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పడానికి సిగ్గనిపిస్తలేదా..? అని మండిపడ్డారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధమా అని చాలెంజ్ చేసిన కేటీఆర్.. హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం ఆగదని మరోసారి స్పష్టం చేశారు.

చేతకాని మాటలు చెప్తారా..?

అధికార పీఠం మీద కూర్చొని చేతకాని మాటలు చెప్తారా..? కేసులు పెట్టడం, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం.. ఇదేనా మార్పు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కడుపు కట్టుకుంటే రూ.40 వేల కోట్లు వస్తాయని రేవంత్ అన్నారు. మరి ఏమైంది.? రుణమాఫీ అందరికీ ఎందుకు చేయలేదన్నారు. ప్రభుత్వ ఖర్చులన్నీ పోను నెలకు రూ.1,734 కోట్ల మిగులు ఉంది. వాస్తవాలు ఇలా ఉంటే.. రూ.4వేల కోట్ల లోటు ఉందని అబద్దాలు చెబుతున్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, కుట్ర అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు, లోకేశ్ బాధ్యత కలిగిన వారు కాబట్టి అలాంటి పనులు చేయలేదు

## మొదటి పేజీ తరువాయి

ఆయన వెంట మంత్రులు అచ్చెన్నాయుడు, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నేత కళా వెంకట్రావు కూడా ఉన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లకు సంబంధించి విశాఖ కలెక్టరేట్ లో ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని పర్యటనకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రుల బృందం దిశానిర్దేశం చేసింది. ఈ సమీక్షా సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మిషన్ మోడ్ తో పనిచేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

అందరూ కలిసికట్టుగా మిషన్ మోడ్ తో పనిచేసి జనవరి 8న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రధాని ఏపీ వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. అందరూ సింగిల్ ఏజెండాతో పనిచేయాలని, గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు అధికారులు, కూటమి నేతలు బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం

ప్రధానమంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం అని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మోదీ ఎంతో



మద్దతుగా నిలుస్తున్నారని, ఏ రాష్ట్రానికి కేటాయించని ప్రాజెక్టులను, నిధులను ఏపీకి కేటాయించారని తెలిపారు. రాష్ట్రాన్ని ఫాస్ట్ ట్రాక్ లో పెట్టేందుకు కేంద్ర మద్దతు చాలా అవసరమని తెలిపారు. "అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే నినాదం. ఇదేదో కేవలం ఉత్తరాంధ్రకు సంబంధించిన పర్యటన కాదు.. మొత్తం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు సంబంధించినది. మనం కూడా సింగిల్ ఎజెండాతో బూత్ స్థాయిలో మానిటరింగ్ చేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి. అందుకు తగ్గట్లుగా ప్రధాని రోడ్ షో, బహిరంగ సభకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి" అని దిశానిర్దేశం చేశారు. గతంలో విజయవాడలో జరిగిన ప్రధాని రోడ్ షో కంటే మిన్నగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ విజయవాడ రోడ్ షో, చిలకలూరిపేటలో జరిగిన బహిరంగ సభల గురించి ప్రధాని ప్రస్తావిస్తుంటారని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేశారు.

సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలి

ప్రధానమంత్రి రోడ్ షో కు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని మంత్రుల బృందం పోలీసు ఉన్నతాధికారులకు సూచించింది. ఎంతమంది తరలివచ్చినా ఎలాంటి ఆంక్షలు విధించకుండా అందరినీ అనుమతించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. రోడ్ షో ను విభాగాల వారీగా విభజించి ప్రజాప్రతినిధులకు, అధికారులకు బాధ్యతలు అప్పగించారు. రోడ్ షో, బహిరంగ సభలకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను మూడు పార్టీల నుంచి ఒక్కొక్క ప్రజాప్రతినిధి చొప్పన సమన్వయ బాధ్యతలు అప్పగించారు.

బహిరంగ సభకు 3 లక్షల మంది హాజరు

ప్రధానమంత్రి బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు 3 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందుకు తగ్గట్లుగా వసతులు, భోజన సదుపాయం కల్పించాలని మంత్రుల బృందం ఆదేశించింది. జనసమీకరణ, పార్కింగ్, పాస్ ల పంపిణీపైనా సమావేశంలో చర్చించారు. ద్విచక్ర వాహనాలపై వచ్చేవారికీ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ప్రధాని బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రుల బృందం

జనవరి 8వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ప్రాంగణం మొత్తం కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు.

# 'శీష్‌మహల్' కోసం పెట్టిన ఖర్చులు చూస్తే మీకు కళ్లు బైర్లు కమ్ముతాయ్

## మొదటి పేజీ తరువాయి

మోదీ మాట్లాడుతూ..'ఆప్ ప్రభుత్వం 10 ఏళ్లను వృధా చేసింది. భారత్ ఆకాంక్షలు నెరవేరాలంటే ఢిల్లీ అభివృద్ధి అవసరం.అది బీజేపీతోనే సాధ్యం. ఢిల్లీ ప్రజలకు ఆపద స్పష్టంగా ఉంది. అందుకే ఇక్కడ మోదీ.. మోదీ అనే పేరు మాత్రమే ప్రతిధ్వనిస్తుంది. 'ఆప్దా నహీ సాహేంగే, బాదల్ కే రహేంగే'(మేం ఆపదను సహించం..మార్పు తీసుకొస్తాం)'అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో కేజ్రీవాల్ అధికారిక నివాసంపై మోదీ ప్రశ్నలు సంధించారు. మీరు కేజ్రీవాల్ ఇల్లును చూశారా? తన నివాసం కోసం కళ్లు బైర్లు కమ్మేలా భారీ మొత్తంలో వెచ్చించారు. మోదీ తన కోసం షీష్ మహల్‌ని నిర్మించుకోవచ్చు. కానీ ఢిల్లీ ప్రజలకు ఇళ్లు నిర్మించేందుకే మా ప్రాధాన్యమని సూచించారు. అనంతరం, ఓ వైపు ముచ్చటగా మూడోసారి హస్తిన పీఠాన్ని దక్కించుకొని హ్యాట్రిక్ కొట్టాలని కేజ్రీవాల్ ఉవ్విళ్లూరుతుంటే.. ఈసారి ఎలాగైనా ఢిల్లీ గద్దెనెక్కాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. మోదీ సైతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ఉద్దేశిస్తూ..ఆప్ నాయకత్వం దేశ రాజధాని ఢిల్లీని సంక్షోభంలోకి నెట్టివేస్తోందని ఆరోపించారు. అవినీతి, నిర్వహణ లోపాలు ఉన్నాయని ఎత్తి చూపారు. 'దేశం బీజేపీపై నమ్మకాన్ని చూపుతోంది. ఈశాన్యలో, ఒడిశాలో కమలం వికసించింది. హర్యానాలో మూడోసారి బీజేపీని ఎన్నుకుంది. మహారాష్ట్రలో బీజేపీ ఘనవిజయం సాధించింది. కాబట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కమలం వికసిస్తుందని నేను నమ్ముతున్నాను. అందుకే ఢిల్లీ ఉజ్వల భవిష్యత్తు కోసం బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఢిల్లీ ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నారు. ఢిల్లీని అభివృద్ధి చేసేది బీజేపీయే. ఇప్పుడు ఢిల్లీలో 'ఆప్దా నహీ సాహేంగే, బాదల్ కే రహేంగే' అనే నినాదం మాత్రమే వినిపిస్తోంది. ఢిల్లీ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అది బీజేపీతో సాధ్యమనే నమ్మకంతో ఉన్నారని మోదీ నొక్కాణించారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదల పై బిగ్ అప్డేట్..!!

## మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులు జమ చేసేవారు. ఇప్పుడు నేరుగా కాలేజీ యాజమాన్యాలకే ప్రభుత్వం ఫీజు రీయింబ ర్స్?మెంట్ నిధులు జమ చేయాలని నిర్ణయించింది. పెద్ద మొత్తంలో ఈ నిధులు పెండింగ్ లో ఉన్నాయి. దీంతో, యాజమాన్యాలకు భరోసా కల్పించేలా ముందస్తుగా కొంత మొత్తం విడుదల చేయాలని నిర్ణయించారు. దీంతో, ఫీజు చెల్లింపుల నేపథ్యంలో విద్యార్థుల్ని ఇబ్బంది పెట్టకుండా చూడాల్సిందిగా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఫీజు బకాయిల చెల్లింపు పైన వైసీపీ నిరసనలకు నిర్ణయించింది. ఈ అంశం పైన తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చింది. మంత్రి లోకేష్ ఈ అంశం పైన ప్రస్తావన చేసారు. రాష్ట్రంలో వేలాదిమంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్?మెంట్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నిధుల విడుదలకు ఆమోదం తెలపాలని కోరగా సీఎం వెంటనే స్పందిస్తూ ప్రాధాన్యతా క్రమంలో విడుదల చేయాలని సూచించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన విధంగా విద్యార్థుల ఖాతాల్లోకి నమోదు చేయాలని కోరారు. నిధులు విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. అప్పటి వరకు విద్యార్థులకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడతల వారీగా నిధులు చెల్లిస్తే యాజమాన్యాలకు సైతం ఆర్థిక భారం తగ్గుతుందని, ప్రభుత్వం ఆ భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా విద్యార్థుల సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలోనూ ఎదురవుతున్న సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విధానంలో గత ప్రభుత్వం అమలు చేసిన విధానానికి స్వస్తి పలికి గతంలో మాదిరిగా విడతల వారీగా ఫీజు బకాయిలు కళాశాలల యాజమాన్య ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# జగన్ జిల్లా టూర్లకు ఆదిలోనే బ్రేకులు...

## మొదటి పేజీ తరువాయి



అంతే కాదు ప్రతీ బుధ గురువారం రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలో ఉండి క్యాడర్ ని పూర్తి స్థాయిలో కలుస్తాను అని వారి నుండి అభిప్రాయాలు సేకరించడం ద్వారా పార్టీని గ్రౌండ్ లెవెల్ నుంచి పునరుత్తేజం కల్పించేలా చూస్తాను అని జగన్ ప్రకటించారు. దీంతో జగన్ జిల్లాల టూర్ మీద వైసీపీలో కొంత ఉత్సాహం కనిపించింది. మొదట సంక్రాంతి పండుగ తరువాత అన్నారు, ఆ తరువాత జనవరి నెలాఖరు అన్నారు. అయితే ఇపుడు చూస్తే ఆదిలోనే బ్రేకులు పడేట్టుగా ఉన్నాయని అంటున్నారు. జగన్ ఈ నెల 11 నుంచి రెండు వారాల పాటు లండన్ ట్రిప్ పెట్టుకున్నారు. ఈ మేరకు ఆయన సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. తన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. దాని మీద విచారణ ఈ నెల 8కి వాయిదా పడింది. ఆ రోజున కోర్టు ఇచ్చే తీర్పు బట్టి జగన్ పర్యటన ఉండొచ్చు. అయితే జగన్ కి అనుమతి లభిస్తే ఆయన ఈ నెలాఖరు వరకూ విదేశాలలోనే ఉండే చాన్స్ ఉంది. ఆయన నెల చివరికి వచ్చినా అప్పటి నుంచి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు చేయడం అంటే కుదిరేది కాదు, కాబట్టి అన్నీ చూసుకుని మాఘమాసం లో మంచి ముహూర్తాన జగన్ జిల్లాల పర్యటనలకు సిద్ధపడతారు అని అంటున్నారు అంటే ఫిబ్రవరి రెండో వారంలో కానీ మూడవ వారంలో కానీ జగన్ జిల్లాల టూర్ ఉండే చాన్స్ ఉందని అంటున్నారు. అయితే వైసీపీకి మొత్తం దిక్కు అయిన జగన్ జిల్లాల టూర్ పేరుతో జనంలోకి వస్తేనే పార్టీ యాక్టివ్ అవుతుందని నాయకులు అంటున్నారు. గతంలో విపక్షంలో ఉన్నపుడు జగన్ పెద్దగా ఆలస్యం చేయకుండానే ప్రజలలోకి వచ్చారు. అయితే ఈసారి అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్న పార్టీగా వైసీపీ జనంలోకి వెళ్తోంది. కాబట్టి తమ ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వ పాలంకు మధ్య జనాలు తేడా తెలుసుకోవడానికి కొంత వ్యవధి ఇవ్వాలన్న ఆలోచనతొనే జగన్ ఈ విధంగా ఆరేడు నెలల సమయం తీసుకున్నారు అని అంటున్నారు. మొత్తం మీద జగన్ ఎంత వేగంగా జనంలోకి వస్తే అంత పార్టీకి మేలు అన్న మాట ఉంది. అయితే జనవరి నెలలో జగన్ విదేశీ పర్యటన ఉండడంతో ఫిబ్రవరికి ఆయన టూర్లు వాయిదా పడవచ్చు అన్నది వినిపిస్తున్న మాట. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# పూరీలోని జగన్నాథ ఆలయంపై ఎగిరిన డ్రోన్.. కలకలం రేపిన ఘటన

భువనేశ్వర్: ఒడిశాలోని పూరీలో ఉన్న ప్రసిద్ధ జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగిరింది. సుమారు అరగంట పాటు అక్కడ తిరిగింది. దీంతో ఈ సంఘటన కలకలం రేపింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున 4.10 గంటల సమయంలో పూరీలోని జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగిరింది. దానికి అమర్చిన కెమెరాలో ఆలయాన్ని చిత్రీకరించింది. కాగా, నో ఫ్లైయింగ్ జోన్ ప్రాంతమైన జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగురడం కలకలం రేపింది. భద్రతా లోపాలపై ఆందోళనకు దారి తీసింది. న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఈ సంఘటనపై స్పందించారు. జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగురవేయడం చట్టవిరుద్ధమని, ఆమోదయోగ్యం కాదని అన్నారు. భద్రతా ఉల్లంఘనకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఆలయం చుట్టూ ఉన్న నాలుగు వాచ్‌టవర్ల వద్ద 24 గంటలపాటు పోలీస్ సిబ్బందిని మోహరించే చర్యలు చేపడతామని అన్నారు. మరోవైపు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పూరీ ఎస్పీ వెల్లడించారు. ఎవరో యూట్యూబర్ ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

# సంపద సృష్టికర్తలు ప్రధానిమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు

## నేదురుమల్లికి పలువురి శుభాకాంక్షలు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కీ వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాకాడులోని ఆయన స్వగృహంలో ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు రాకతో వాకాడులోని నేదురుమల్లి నివాసంలో సందడి వాతావరణం నెలకొంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని, 2027లో జెమిలి ఎన్నికలు వస్తాయన్న వార్తలను బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆ ప్రక్రియ మొదలుపెట్టిన నేపథ్యంలో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా శ్రమించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెడుతున్న తప్పుడు కేసులకు న్యాయస్థానాల ద్వారా ధీటుగా సమాధానమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దక్కిలి మండలం నుండి జె సి ఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి శ్రీహరిరెడ్డి ముప్పలమురళి వేణునాయుడు అరుణాచలం బొలినేని భాస్కర్ నాయుడు రమేష్ రెడ్డి వెంకటరమణయ్య దశరథరామిరెడ్డి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు

రామవరపాడు (శుభోదయం న్యూస్) : ఎన్టీఆర్ జిల్లాబీ విజయవాడ ఈశ్వర సాయి పవర్ సిస్టమ్స్ ఏరియా సేల్స్ మేనేజర్ బల్లెం సునీత పుట్టినరోజు శుభాకాంక్షలు ఈశ్వర సాయి పవర్ సిస్టమ్స్ అధినేత కోసూరు కోటేశ్వరరావు తెలియజేశారు. బల్లెం సునీత మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని మంచి ఆరోగ్యంతో రోజురోజు పదోన్నతి పొందుతూ మంచి స్థాయికి వెళ్ళాలని యజమాన్యం కోరుతుంది.

## కాకర్ల సురేష్ కు
## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దేవన బోయిన




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరికుంటపాడు మండలం వైస్ ఎంపీపీ టిడిపి నాయకులు దేవన బోయిన మధు. ఈ సందర్భంగా మధు ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల సురేష్.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ అధ్యక్షుడుగా డాక్టర్ షేక్ నాయబ్ రసూల్
### వెల్లువలా అభినందనలు తెలిపిన అభిమానులు




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు మధిరె రంగ సాయి రెడ్డి అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రజా చైతన్య విభాగం, ప్రజా సమస్యల విభాగం, మానవ హక్కుల పరిరక్షణ విభాగం, అవినీతి నిరోధక విభాగం, సమాచార హక్కు చట్టం విభాగం, న్యాయ విభాగం, మీడియా %d% జర్నలిజం విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులను నియమించారు. ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు. వీరి పదవి కాలం 2 సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 2021 న రిజిస్ట్రేషన్ కాబడిందని, అలాగే నీతి ఆయోగ్ లో నమోదు కాబడిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాసంకల్ప వేదిక అందులోని విభాగాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని తెలిపారు.

## అంకాలమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి,
## చౌడమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): పిసిపల్లి మండలం పెదఇర్లపాడు పంచాయతీలో అంకాలమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి ,చౌడమ్మ తల్లి పొంగళ్ళు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ పోలు జయరామి రెడ్డి,జడ్పీటీసీ పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,లింగాలదిన్నె నరసింహ రెడ్డి,మడతల ఓబుల్ రెడ్డి ,మేకల మాల్యాద్రి యాదవ్,బోగాల అంజిరెడ్డి,శీలం సుదర్శన్ బోగాల వెంకటేశ్వర్లు,బొమ్ము అంజిరెడ్డి,నరాల రమణారెడ్డి,లెక్కల చెలమారెడ్డి,ఉండేలా వెంగళరెడ్డి,మైలా మాలకొండయ్య,సూర మాల్యాద్రి, పెద్దిరెడ్డి,పాలగిరి బాలిరెడ్డి,సూర కొండారెడ్డి,మందా మహేంద్ర రెడ్డి,మైలా నరేష్,మడతల కిషోర్ రెడ్డి, బోగాల మనోజ్ రెడ్డి, ఆలూరు బీమి రెడ్డి,లెక్కల బ్రహ్మానంద రెడ్డి,యారవ నరసింహ,దేసిరెడ్డి బ్రహ్మ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఈర్ల శ్రీను,మార్తాల వెంకటేశ్వర రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి తన వంతు సహకారం
### కేంద్ర రైల్వే జలశక్తి సహాయ మంత్రి వి. సోమన్న
### విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎంపీ బికె పార్థసారథి, మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంపద సృష్టికర్తలని కేంద్ర రైల్వే జలశక్తి సహాయ మంత్రి వి. సోమన్న అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి, రాష్ట్ర బి. సి, సంక్షేమం మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పుట్టపర్తి




శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రైల్వే అజయ్ శర్మ,అమితేష్ కుమార్ , బెంగళూరు డివిజనల్ రైల్వే మేనేజర్, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ మరియు వివిధ రైల్వే విభాగాలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు, రైల్వే ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే సహాయం మంత్రి సోమన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి నిర్వచనం అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం పాటుపడేసుపరిపాలన దక్షత కలిగిన నాయకుడని , చంద్రబాబు అంటే తనకు ఎంతో ఇష్టమని మంత్రి అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి తన వంతు సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శ్రీ సత్యసాయి జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ కాలంనాటి రెండవ రాజధానిగా ఉన్న పెనుకొండలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ వంతెన పెనుకొండ పట్టణం అనంతపురం ధర్మవరం మరియు పుట్టపర్తి మధ్య రైల్వే ట్రాక్ల మీదుగా రోడ్డు రాకపోస్తులకు అతుకులు లేకుండా సులభతరం చేస్తున్నదని మంత్రి నేటితో పెనుకొండ వాసుల చిరకాల కోరిక నెరవేరిందని మంత్రి పేర్కొన్నారు. 2021మార్చి15 న నిర్మాణం సుమారు రూ.33.50 కోట్లతో 63.4 మీటర్లు అనంతపురం వైపు 443 మీటర్లు మరియు పెను కొండ వైపు130 మీటర్ల అప్రోచ్ పొడువుగా ఈ వంతెన నిర్మాణం జరిగి నేడు ప్రజలకు ఉపయోగంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు.రైల్వే శాఖకు సంబంధించి కేంద్ర బడ్జెట్ 2009 నుండి 2004 వరకు ఆంధ్రప్రదేశ్ సగటు వార్షిక రైల్వే బడ్జెట్ .రూ .886 కోట్లు కాగా ప్రస్తుతం 2024 -2025 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ. 9151 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. అలాగే 2009 నుండి 2014 వరకు 1168 కిలోమీటర్ల ట్రాక్ డబ్బింగ్ పనులు ఆంధ్రప్రదేశ్ లో జరిగినట్లు తెలిపారు. గతం పది సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో సుమారు36 84 కిలోమీటర్ల డబ్బింగ్ పనులు జరిగాయని, అలాగే ట్రాక్ల విద్యుదీకరణ పై కూడా ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించినట్లు మంత్రి తెలిపారు. 2014 నుండి ఇప్పటివరకు రైల్వే అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. .33428 కోట్లు కేటాయించడం జరిగిందని, అమృత్ భారత్ కు సంబంధించి రూ. 33 50 కోట్ల వ్యయంతో రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ పథకం కింద మొత్తం 73 స్టేషన్లలోఅభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని తిరుపతి స్టేషన్ అభివృద్ధి కి రూ. 300 కోట్లతో పనులు జరుగుతున్నాయని, విశాఖపట్నం స్టేషన్ కు రూ.456 కోట్లతో, నెల్లూరు రూ.103 కోట్లతో, హిందూపురం కు ఏ బి ఎస్ ఎస్ కింద సుమారు రూ. 20 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. పెనుకొండలో కూడా రూ.20 కోట్ల రూపాయలతో గూడ్స్ షెడ్ నిర్మాణానికి పరిపాలన అనుమతి చర్యలు రూ.300 కోట్లతో పెనుగొండ నుండి మక్కాజిపల్లి డబ్బింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని చాకర్లపల్లి స్టేషన్ను నెల రోజుల్లో ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.అలాగేపెనుకొండ పుట్టపర్తి ప్రాంతంలో రైల్వేపనుల పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని మంత్రి తెలిపారు.చాకర్లపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు, పెనుకొండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద అవసరమైన పనులు అన్నింటిని30 రోజుల్లో నిర్మాణాల పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే శాఖ అధికారులను సభవేదిక నుంచే మంత్రి ఆదేశించారు. అలాగే హిందూపురం ఎంపీ పార్థసారథి,మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి ల అభ్యర్థనలను మంత్రి స్పందించి ఆయా ప్రాంతాలలో కూడా సత్వరమే రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.అంతకుముందు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల తర్వాత కేంద్రం నుండి రైల్వే శాఖ మంత్రి ఈ ప్రాంతానికి రావడం ఎంతో శుభ పరిణామం అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎంపీ తెలిపారు.ముఖ్యంగా పెను కొండ ప్రాంతం నిత్యం ప్రజలు అనేక పనులకు వెళ్లి రావడం జరుగుతున్నదని, కర్ణాటక ప్రాంతం దగ్గరగా ఉందని అలాగే పెనుకొండలో కూడా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అందువల్ల ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక దృష్టిని సారించాలని మంత్రి ని కోరారు. 2018లో తాను పెను కొండ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రస్తుత బ్రిడ్జి నిర్మాణమునకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేశారని ఎంపీ గుర్తు చేశారు. చాకర్లపల్లి బ్రిడ్జికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అయితే గత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని తెలిపారు. ఈ ప్రాంతంలో కియాకార్ల పరిశ్రమ ఏర్పడడంతో ట్రాఫిక్ సమస్య కూడా ఉందని పర్యాటక కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేక సహకారాలు అందించాలని ధర్మవరం నుండి హిందూపురం వరకు మచిలీపట్నం రైలు సదుపాయాలు, హౌరా నర్సాపురం కె ఎస్ ఆర్ బెంగళూరు రైళ్లను తను కూడా రైల్వేస్టేషన్ల లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్ర మోదీ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో స్ఫూర్తి దాయకంగా భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల్లో మంచి ప్రభుత్వముగా గుర్తింపబడింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో అనతి కాలంలోనే ఒకవైపు పోలవరం మరోవైపు అమరావతి పనులు ప్రభుత్వం ద్వారా జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే దిశగావిజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారన్న నమ్మకం, విశ్వాసం ప్రజల్లో కలుగుతున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం రైల్వేమంత్రికి వివరిస్తూ, ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అనంతపురం కరువు జిల్లా అని తాగునీటి సాగునీటి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, రాష్ట్రం విడిపోయిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరగలేదని, అయితే ఈ ప్రాంతాన్ని ఆదుకునే దిశగా దూర దృష్టితో ఆలోచించి పెనుకొండ వద్ద కియా కార్ల సంస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని మంత్రి సవితమ్మ తెలిపారు. విజయనగర సామ్రాజ్యంలో రెండవ రాజధాని గా పేరున్న పెనుగొండ ప్రాంతానికి ఘనమైన చరిత్ర ఉందని పర్యటక ప్రాంతాలు, దర్శనీయ స్థలాలతో పాటు ఇస్కాన్ దేవస్థానం నిర్మాణం కూడా జరుగుతుందని మంత్రికి తెలిపారు. ప్రజలు, పర్యాటకులకు



రైల్వే సేవలు అవసరం గా గుర్తించి సహకారాలు అందించాలని మంత్రిని కోరారు.పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డి తన నియోజకవర్గంలోని కొత్తచెరువు రైల్వే అండర్ బ్రిడ్జిని రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా మార్చాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్ డి ఓ ఆనంద్, తహసిల్దార్ శ్రీధర్, ఏసీఎం ఉమేష్ నాయక్, టి. ఐ. సతీష్ రెడ్డి, పెనుగొండ రైల్వే స్టేషన్ ఎస్.ఎం. రమణారెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ డోలు వాయిద్య కళాకారులు
## "లయ జ్ఞాన జ్యోతి" టంగుటూరి రాంబాబు ఇక లేరు



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : టంగుటూరు గ్రామానికి చెందిన ప్రముఖ డోలు వాయిద్యా కళాకారులు టంగుటూరి రాంబాబు (42) శబరిమల యాత్రలో గుండెపోటుతో హటస్మరణం చెందరని వారి శిష్య బృందం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ క్రమంలో అందరికీ సూపరిచితులైన ప్రముఖ డోలు వాయిద్యకారులు రాంబాబు హట్టస్మరణం టంగుటూరు గ్రామ ప్రజలను శోకసముద్రంలో ముంచెత్తింది. ఆయన నేపథ్యం గురించి వారి శిష్య బృందం వివరిస్తూ... తమిళనాడు రాష్ట్రంలోని ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ డోలు విద్వాంసులైన టి ఆర్ సుబ్రహ్మణ్యం వద్ద రాంబాబు శిష్యరికం చేశారన్నారు. తదనంతరం ఆంధ్ర తమిళనాడు కేరళ కర్ణాటక మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో రాంబాబు అనేక కచేరీలు చేసి సంగీత ప్రియులకు దగ్గరయ్యారని ఈ క్రమంలో ఆయా రాష్ట్రా ప్రభుత్వాలు నుంచి 'లయ జ్ఞాన జ్యోతి' బిరుదుతో ఆయనను సత్కరించి గౌరవించాయన్నారు. గ్రేడ్ వన్ ఆర్టిస్టుగా రాంబాబు అందరికీ సుపరిచితులని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆలిండియా రేడియో దూరదర్శన్లో అనేక ప్రోగ్రాంలను ఆయన ఇవ్వడం జరిగిందని గుర్తు చేయటం జరిగింది. తను ప్రావీణ్యం పొందిన కళను పదిమందికి పంచాలని నేర్పాలనే దృఢ సంకల్పంతో టంగుటూరులో ఒక సంగీత పాఠశాలను ప్రారంభించి 300 మంది పైచిలకు డోలు వాయిద్య కారులను తయారు చేసిన ఘనత ఆయనకె దక్కిందని శిష్య బృందం కొనియాడింది. రాంబాబు అకాల మరణంతో సంగీత ప్రపంచం మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుండి అనేకమంది ప్రముఖ సంగీత కళాకారులు విచ్చేసి రాంబాబు పార్థివ దేహానికి పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా స్థానిక పట్టణ ప్రముఖులు ప్రజలు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం అంతిమయాత్ర సాగింది.

## నిరుపేదలకు, దివ్యాంగులకు, వృద్ధులకు, అనాధలకు భోజన పంపిణీ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కోటి కోసం ఒకటి తిప్పలు అన్నదే పెద్దల మాట, ఎంతోమంది నిరుపేదలు ఎన్నో కష్టాలు అనుభవిస్తూ ఆకలి తీర్చుకోలేని అభాగ్యులు ఎందరో మనదేశంలో ఉన్నారు. అలాంటివారికి మన కనిగిరి ప్రాంతంలోనే దివ్యాంగులు, వృద్ధులు, అనాథలు, నిరుపేదలు, యాచకులు మొదలగు వారికి శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంగం బృందం మా వంతుగా ప్రతిరోజు ఒక్కరికైనా ఆకలి తీర్చాలి అనే ఉద్దేశంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అందుల ప్రదాత లూయిస్ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు
### ముక్కోటి ఏకాదశికి ముమ్మర ఏర్పాట్లు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన వరికుంటపాడు లో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ శుక్రవారం తొలి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని సంబంధించి అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఏ విధంగా చేయాలి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ముక్కోటి ఏకాదశి పర్వతనానికి భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుత్తి వెంకట రాజా, వరికూటి చిరంజీవి, కదిరి వెంకట మోహన్ రావు, బొడ్డు శివారెడ్డి, మేడసాని వీరనారాయణ, బత్తల వెంకట లక్ష్మీనారాయణ, పోలుబోయిన మాలకొండ రాయుడు, ఉప్పు కొండయ్య, బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి, మెంట రాఘవేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంగిచెర్ల రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

### హాజరైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మంద సంజీవరెడ్డి



మేడిపల్లి, మండలం రిపోర్టర్ - బైరెడ్డి సందీప్ రెడ్డి (శుభోదయం న్యూస్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల రెడ్డి సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున విద్యా జ్యోతి హై స్కూల్ ప్రాంగణంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద



సంజీవరెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బారసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జిల్లెల సంజీవరెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య, మోదుగుల శేఖర్ రెడ్డి, ఎడ్ల దీపకరన్ రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు బి శ్రీనివాస్ రెడ్డి, కె శశిధర్ రెడ్డి, రామ్ రెడ్డి, సురేఖ వెంకట్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రఘు తిరుపతిరెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసంత్ కుమార్ కు ఆత్మీయ సన్మానం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్ జీ వన్ ఏరియా అధ్యక్షునిగా పి వసంత్ కుమార్ఎన్నికైనందుకుగాను సెక్టర్:2 ఏరియాలో పనిచేస్తున్న సివిల్ కాంట్రాక్టు కార్మికులసూపర్వైజర్ సిహెచ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో హృదయపూర్వక ఘన సన్మానాన్ని ఏర్పాటు చేసి అభినందనీయంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ సివిల్ ఆర్జి 1ఏరియా కేడిఎన్ వరప్రసాద్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీ సెక్టర్ టు ముదిగిరి మల్లేష్ , ఫిట్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్,కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షుడు సిపెల్లి బ్రహ్మానందం, ఉపాధ్యక్షుడు లింగబత్తుల రమేష్,కాంటాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఎన్ టిపిసి హెచ్ఆర్ డైరెక్టర్ జాడ్లి ని కలిసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్): ఎన్ టి పి సి కాంట్రాక్ట్ కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించడంతోపాటు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కారించడానికి ఎన్ టి పి సి సిఎస్ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఆదివారం ఢిల్లీలోని ఎన్ టి పి సి హెచ్ ఆర్ డైరెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు.

## చేనేత కార్మికులకు త్రిప్పు పథకం కొనసాగించాలి



మోత్కూర్, మండలం రిపోర్టర్ - పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్) : చేనేత భీమా 18 సంవత్సరాల పైబడిన చేనేత కార్మికులకు వయసుతో నిమిత్తం లేకుండా అమలు చేయాలి. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్యచేనేత కార్మికులకు గత నాలుగు నెలల నుండి త్రిప్ట పథకం వస్తదో రాదో అని ఆందోళన చెందుతున్నారు ఈ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున మోత్కూర్ మున్సిపాలిటీ లోని స్థానిక పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగరి రాములు అధ్యక్షతన జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ చేనేత రుణాలు మాఫీ చేస్తానని ఇప్పటివరకు చేయలేదు అట్టి రుణాలను మాఫీ చేసి షరతులు లేకుండా చేనేత కార్మికులకు రెండు లక్షల రూపాయల వరకు ఇప్పించాలని ఇదివరకు ఉన్నటువంటి హెల్త్ ఇన్సూరెన్స్ ను యధావిధిగా కొనసాగించాలని చేనేత కార్మికులకు ఫార్టీ పర్సెంట్ నూలు సబ్సిడీని నేరుగా చేనేత కార్మికులకు అందజేయాలని చేనేత సహకార సంఘాలకు ఎలక్షన్ నిర్వహించాలనిఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో.మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్ మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తాటి లక్ష్మణ్ గుర్రం అంబదాస్ జల్ది సోమయ్య పోచం నరసింహ కందుల వెంకన్న మహేశ్వరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమే సకల జనులకు రక్షణ ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగమే ఆదర్శం

### బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్): ఆలయ ఫౌండేషన్ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు, ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని పూలే అంబేద్కర్ విగ్రహాలకు బి ఎం ఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా



అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తిట్ల రమేష్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యాదగిరి సత్తయ్య, వడ్డేపల్లి దాస్ మాట్లాడుతూ బాల భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి భారత రాజ్యాంగమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరి మధు,మైస రాజేష్,తీట్ల రమేష్ బాబు,కాంపల్లి సతీష్, మంతెన లింగయ్య, శనిగరపు రామస్వామి, దుబాసి బొందయ్య,ఆకునూరి బాబా, అంకుస్, గద్దలశశిభూషణ్, కాశిపాక రాజమౌళి,బూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి హాజరైన.... ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు



మోత్కూర్, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్ ):జనవరి 6: మోత్కూరు పట్టణంలోని ఎల్.ఎన్ గార్డెన్స్ లో మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత సైదులు గౌడ్ పిల్లల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన.మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ , మాజీ జెడ్పీ చైర్మన్లు ఏలిమినేటి సందీప్ రెడ్డి, గుజ్జ దీపికా యుగంధర్ రావు రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి , నేవూరి ధర్మేందర్ రెడ్డి, మధర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహ రెడ్డి తెరాస మోత్కూర్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట జిహెచ్ఎంసి ఏఈకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్):నూతన సంవత్సరం



పురస్కరించుకొని అడ్డగుట్ట 142 డివిజన్ జిహెచ్ఎంసి ఏఈ అసిస్ తివారి కి తన కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని దశాబ్ద కాలంగా



పట్టించుకోని పనులు, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టిపిసిసి కేకేసి సికింద్రాబాద్ డిసిసి జిల్లా చైర్మన్ గంట రాజు సాగర్, దొమ్మాటి శివకుమార్, అబ్దుల్ ని సార్, ఉపేందర్,ఆమీర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి పై చదువుల కొరకు ఆర్థిక సహాయం సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల (శుభోదయం న్యూస్ ):గుమ్మడిదల గ్రామానికి చెందిన దేవర్ల ప్రభాకర్ కుమారుడు దేవర్ల కార్తీక్ చదువుల్లో బాగా రాణించేవారు. అయినప్పటికీ కుటుంబ పరిస్థితి ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంప్రదించారు. ఈ మేరకు విద్యార్థి దేవర్ల కార్తీక్ పై చదువుల కొరకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చదువుల్లో బాగా రాణించి గ్రామానికి జిల్లానికి మంచి పేరు తీసుకురావాల్సిందిగా కోరారు. ఇందుకు గాను కార్తీక్ తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

## మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న పృథ్వీరాజ్



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పట్టణంలోని శ్రీ బండల మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. జాతర మహోత్సవం భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు.అలాగే, మెడికవర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని, భక్తులకు ఉన్న ఆరోగ్య సంబంధిత



సేవలను పొందే అవకాశం గురించి అవగాహన కల్పించారు. భక్తులు ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటే, ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స పొందాలని పృథ్వీరాజ్ సూచించారు. జాతర మహోత్సవం, భక్తుల భక్తి ప్రపత్తులు, ఆరోగ్య సేవలు అన్నీ కలగలిసి మల్లన్న జాతరను మరింత ప్రత్యేకంగా మార్చాయి అని అన్నారు.

## అహల్య భాయ్ హొల్కర్ గారి త్రీ శతాబ్ది జయంతి ఉత్సవాలలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్లా రాజు ముదిరాజ్



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): ఆర్ఎస్ఎస్ సామాజిక సమరత వేదిక ఆధ్వర్యంలో పటాన్ చెరువు మండలం ఇంద్రేశం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అహల్యా బాయ్ హోల్కర్ గారి త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పారిశుద్ధ కార్మికులకు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ నాయకులు అప్పల ప్రసాద్ జి విచ్చేశారు వారు మాట్లాడుతూ అహల్య బాయి హొల్కర్ 300ల.సంవత్సరాల క్రితమే హిందూ ధర్మం కొరకు సనాతన ధర్మం కొరకు మహిళల కొరకు వితంతువుల కొరకు ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నారని అన్నారు ముఖ్యంగా హిందుత్వం గొప్పతనాన్ని భారతదేశం గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేశారు. అలాగే కుటుంబ



వ్యవస్థ గురించి గోమాత గురించి సనాతన ధర్మం గురించి రాబోయే తరాల చిన్నారులకు మహిళలకు ప్రజలకు అప్పుల ప్రసాద్ జి తెలియజేశారు. హిందూ ధర్మం అంటే చాలా గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, పటాన్చెరువు బిజెపి మండల అధ్యక్షులు వీరేశం,ఆర్ఎస్ఎస్ నాయకులు బిజెపి నాయకులు హిందూ బంధువులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటే దోహదం..: నీలం మధు ముదిరాజ్..

### సక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో నీలం..




పటాన్చెరు, (శుభోదయం న్యూస్): స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి




ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం మధు అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం మధు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, ఎక్స్ సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు శాతు గుమ్మడిదలలో గడ్డివాము దగ్ధం

## సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి..

### బాధిత రైతుకు ఆర్థిక సహాయం అందజేత





గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ఆదివారం ప్రమాదపు శాతు పూర్తిస్థాయిలో దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు విషాన్ని తెలుసుకున్న సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయంగా 10,000 పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి విభాగం జిల్లా సెక్రటరీ గా నియామక పత్రం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదగా కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా విద్యార్థి విభాగం. దండుగులా లింగమయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణలోని బీసీ జనాభా 52% ఉన్నటువంటి వారికి 42 శాతం విద్య ఉపాధి రాజకీయ రంగాలలో అవకాశాలు కల్పించాలని విద్యార్థి విభాగం పోరాడాలని తెలిపారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ లు అన్నారు.లింగమయ్య మాట్లాడుతూ నాపైన ఎంతో నమ్మకంతో జిల్లా విద్యార్థి విభాగం బాధ్యతలు నాపైన నమ్మకంతో వారు నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసారు.వారి నమ్మకాన్ని నిలబెడతానని తెలిపాను.

## జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్య




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) :- లింగంపేట్ మండల కేంద్రా నికి చెందిన కమ్మరి గంగరాజు వయసు -29 సం లు మృతుడు భార్య అయినా సోని తన కూతురు ఆధార్ కార్డు గురుంచి తన తల్లి గారింటి కి శుక్రవారం వెళ్లగా, ఇంటివద్ద మృతుడు తన తల్లి అనసూయమ్మ ఉన్నారు. శనివారం నాడు రాత్రి 2 గంటలకు లేచి చూడగా మృతుడు గంగరాజు కనబడక పోయేసరికి చుట్టు ప్రక్కల వెతికిన ఆచూకీ దొరకపోవటం తో పోలీస్ స్టేషన్ యందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయటం జరిగింది. మృతుని గురుంచి వెతుకుతుండగా అయిలాపూర్ చెరువు కట్ట పై చెప్పులు కనబడగా అనుమానం తో చెరువులో వెతకగా గంగరాజు మృతదేహ లభ్యంమైంది. కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన విషయం ఏమనగా, మృతుడు లోన్ యాప్ లలో డబ్బులు పోగొట్టుకున్నాడని, దాంతో జీవితం పై విరక్తి చెంది చనిపోయాడు అని తెలిసింది. మృతునికి భార్య, ఒక కూతురు ఉన్నారు.తల్లి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో రూ. 25,000/వేల రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న,సంజీవరెడ్డి,సామ రామిరెడ్డి,ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్,గోపరాజు పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి,పులగూర్ల లింగారెడ్డి,పాలకూర మల్లేశం, చిల్లర స్వామి,సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు,వెంకటేశం బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ధనమ్మ అనారోగ్య కారణాలతో హైదరబాద్ లోని నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న తనకి 5,00,000/-ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కుని చికిత్స నిమ్మిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేయడం జరిగింది.c

### ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై ప్రభుత్వం నాన్చివేత ధోరణి మానుకోవాలి

### ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ

జహీరాబాద్/ఝరాసంగం::ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై ప్రభుత్వం నాన్చివేత ధోరణి మానుకోవాలి, ఎంఎస్పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనకై ప్రతి మాదిగ పల్లె నుంచి డప్పును సంకన వేసుకొని హైదరాబాద్ కు తరలి లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం గుండెలు అదిరేలా లక్ష డప్పులు మోగించాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై నాచ్చివేత ధోరణి మానుకొని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఝరాసంగం మండలం లో అంబేద్కర్ విగ్రహం ముందు కమిటీ వెయ్యడం జరిగింది మండల అధ్యక్షులుగా. మైకల్ మాదిగ , ఉపాధ్యక్షులుగా తరుణ్, వినయ్, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, హనోక్,కార్యదర్శులు గా నరేష్, జైపాల్, శ్రీనివాస్ కమిటీ సభ్యులు..శాంసన్, చిన్న, పాల్, శ్రీకాంత్, ప్రసన్న కుమార్, అభిషేక్, దాస్, సాయి, శ్రీధర్, నాని. అరుణ్, ప్రమోద్ కుమార్, నర్సి%శీ%ములు, విక్రమ్, వినోద్, చరణ్,పేతురు, సునీల్. రంజిత్ దేవరాజ్, ప్రదీప్, శ్రీకాంత్, మనోజ్ కుమార్, రూబెన్, నెల్సన్ మాదిగలు ఇట్టి కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సహకారం అందిస్తా..

### - త్వరలో మినీ స్టేడియం కు మహర్దశ
### - శారీరక, మానసిక వికాసానికి క్రీడలు అవసరం
### - కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి

కావలి ప్రతినిది:క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని, యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో కావలి స్పోర్ట్స్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కావలి నియోజకవర్గ మరియు జలదంకి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. స్టేడియంకు విచ్చేసిన ఆయనకు టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. టాస్ వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో మినీ స్టేడియంకు మహర్దశ పట్టనుందని తెలిపారు. శాప్ అధికారులు రావడం జరిగిందని, స్టేడియంకు అవసరమైన పనుల కొరకు డిపిఆర్ లు తయారు చేయడం జరిగిందన్నారు. స్టేడియంను చదును చేయడానికి, అవసరమైన మట్టి తొలకాలకు సంబంధించిన ఖర్చులు తాను భరిస్తానని అన్నారు. వాకర్స్ కు ఇబ్బందులు తలెత్తకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని తెలిపారు. ఎక్కడ చెమట చిందుతుందో అక్కడ విజయం దరి చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మదన్ మోహన్ రెడ్డి, సిద్దు, బుర్లా శ్రీధర్ రెడ్డి, దేవరకొండ శ్రీను, ఆళ్ళ శ్రీను, విక్రమ్ రెడ్డి, మొగిలి కల్లయ్య, కుందుర్తి కిరణ్, రఫీ, దామా మాల్యాద్రి, గంగినేని వెంకటేశ్వర్లు, శానం హరి, జనిగర్ల మనోహర్, పులిమి రామిరెడ్డి, క్రీడాకారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## శారీరక ,మానసిక వేధింపులకు గురి చేస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదు.

### దళితులు పై చిన్నచూపా....

కావలి ప్రతినిది:దళిత మహిళ అయిన నన్ను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్న పాపనబోయిన మల్లికార్జన రెడ్డి పై పోలీసులు సరైన చర్యలు తీసుకోవటం లేదని దగదర్తి మండలం, సిద్ధారెడ్డి పాలెం కు చెందిన దళిత మహిళ రావూరు వెంకటరమణమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం పట్టణంలోనే జర్నలిస్టు క్లబ్ నందు ఆమె ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు గాలి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మాల్యాద్రి లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించింది.అనంతరం ఆమె మాట్లాడుతూ దగదర్తి మండలం చెన్నూరు పంచాయతీ సిద్ధారెడ్డి పాలెం గ్రామంకు చెందిన నేను 2012 సంవత్సరం నుంచి (వి ఒ ఎ ) విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నామని ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మా పంచాయతీ పరిధిలోనే తిమ్మారెడ్డిపాళెంక చెందిన పాపాన బోయిన మల్లికార్జున రెడ్డి గత కొద్ది రోజులుగా నాకు వీడియో కాల్స్, వాట్సప్ కాల్స్ చేస్తూ మానసికంగా, శారీరకంగా వేధిస్తూ నా కోరికలను తీర్చాలంటూ వేధిస్తున్నారని ఆమె వాపోయింది. అయితే జరిగిన విషయాన్ని పెద్దలతో చర్చించి జిల్లా జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేశానని తెలిపారు. అలానే పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేస్తే గత నెల 28 న ఎఫ్ ఐ ఆర్ చేసి అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.ఇప్పుడు కూడా అతను నన్ను కారును ,బండిను అడ్డంపెట్టి కులం పేరుతో కూడా దూషిస్తూ వేయిస్తున్నారని పెర్కొన్నారు.అతని వల్ల నాకు ప్రాణహాని ఉందని అధికారులు స్పందించి తక్షణమే నాకు న్యాయం చేయకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యా శాఖ మంత్రి లోకేష్ లను కలసి విన్నవించుకొని దళిత మహిళ పై జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# లీకైన పైపులైన్ - వృధాగా పోతున్న నీరు మొర పెట్టుకున్న పట్టించుకోని అధికారులు

### కలుషితం అవుతున్న తాగునీరు

వనపర్తి జిల్లా వనపర్తి జిల్లా, కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో గత నెలరోజులు గా తాగునీటి పైపు లీకేజీ అయి త్రాగు నీరు వృధాగా పోతున్నప్పటికి అధికారులు స్పందించక పోవడంతో డ్రైనేజీ పక్కనే ఉండంతో త్రాగు నీరు కలుషితం అవుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని,గ్రామ ప్రజలు, కాలనీ వాసులు వాపోతున్నారు.

## వరుసగా రెండోసారి.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆస్ట్రేలియా పదేండ్ల తర్వాత బోర్డర్-



గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ (ఫైనల్‌కు చేరింది. జూన్‌లో జరిగే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా గద కోసం పోరాడనున్నాయి. రెండేండ్ల క్రితం జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ట్రోఫీని ముద్దాడింది. హైదరాబాద్: పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. జూన్‌లో జరిగే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా గద కోసం పోరాడనున్నాయి. రెండేండ్ల క్రితం జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ట్రోఫీని ముద్దాడింది.కాగా, సిడ్నీ వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో ఆసీస్ ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (41), కొన్‌స్టాప్ (22) భారత బౌలర్లపై తొలి నుంచే ఎదురుదాడికి దిగారు. దూకుడుగా ఆడుతూ లక్ష్యాన్ని తగ్గించేకు ప్రయత్నించారు. వారిద్దరూ ఔతైన తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్, స్టీవ్ స్మిత్ ఆకట్టుకోలేకపోయారు. అయితే ట్రావిస్ హెడ్ (34), వెబ్‌స్టర్ (39) మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు.దీంతో పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1 తేడాతో గెలుపొందింది. 2016-17 నుంచి 2022-23 మధ్య నాలుగుసార్లు భారత్ ఈ ట్రోఫీని సొంతం చేసుకున్నది. ఇప్పుడు బీజీటీ సిరీస్‌లో ఓడింది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియాకు ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఆశలు గల్లంతయ్యాయి. 2023-25 డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్‌కు ఇదే చివరి మ్యాచ్. సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో 2021, 2023లో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన భారత్ ఈసారి అర్హత సాధించలేకపోయింది.

## ఆస్ట్రేలియా ఫస్ట్ వికెట్ డౌన్..

## కొన్‌స్టాస్ ఔట్ ఎట్టకేలకు ఆస్ట్రేలియా వికెట్ పడింది.



ప్రసిద్ధ్ కృష్ణ వేసిన 4వ ఓవర్‌లో ఓపెనర్ కొన్‌స్టాస్ (22) సుందర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో 161 స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించింది. ఆస్ట్రేలియా ఫస్ట్ వికెట్ డౌన్.. కొన్‌స్టాస్ ఔట్ సిడ్నీ: ఎట్టకేలకు ఆస్ట్రేలియా వికెట్ పడింది. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన 4వ ఓవర్‌లో ఓపెనర్ కొన్‌స్టాస్ (22) సుందర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో 161 స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించింది. బుమ్రా గౌర్హాజరీలో సిరాజ్ తొలి ఓవర్ వేశాడు. ఆ ఓవర్‌లో 13 రన్స్ ఇచ్చాడు. ఆ తర్వాత బౌలింగ్‌కు వచ్చిన ప్రసిద్ధ్ కూడా 13 పరుగులు సమర్పించుకున్నాడు.దీంతో 3 ఓవర్లు ముగిసే సరికి ఆస్ట్రేలియా 39 రన్స్ చేసింది. అయితే 39 పరుగుల వద్ద ప్రసిద్ధ్ వేసిన నాలుగో ఓవర్‌లో భారీ షాట్‌కు యత్నించిన కొన్‌స్టాప్.. వాషింగ్టన్ సుందర్‌కు దొరికిపోయాడు. ప్రస్తుతం 5 ఓవర్లు ముగిసే సరికి 41 రన్స్ చేసింది. విజయం సాధించాలంటే ఆస్ట్రేలియా మరో 122 రన్స్ చేయాల్సి ఉంది.

## అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ ఖాతాలో అరుదైన ఫీట్



టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్ఆర్ఆర్ రికార్డును బద్దలు కొట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. కాగా ఈ చిత్రం ఖాతాలో అరుదైన ఫీట్ చేరిపోయింది. పుష్ప 2 ది రూల్ బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రూ.806 కోట్లు గ్రాస్ వసూళ్లు చేసి నంబర్ 1 స్థానంలో నిలిచింది. 31 రోజుల్లో ఈ ఫీట్ నమోదు చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.కాగా పుష్ప 2 ది రూల్ వరల్డ్‌వైడ్‌గా రూ.1,719 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రంలో కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుంది :



ఎమ్మెల్సీ కవిత రాష్ట్రవ్యాప్తంగా 19,600 సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గత 26 రోజులుగా సమ్మె చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కుటుంబాలతో సహా రోడ్లపై నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులతో ముఖ్యమంత్రి, మంత్రులు కనీసం చర్చించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుంది : ఎమ్మెల్సీ కవిత ఎ రాష్ట్రవ్యాప్తంగా 19,600 సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు గత 26 రోజులుగా సమ్మె చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కుటుంబాలతో సహా రోడ్లపై నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులతో ముఖ్యమంత్రి, మంత్రులు కనీసం చర్చించకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఇప్పుడు మాత్రం అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, నిరసనలు కొనసాగిస్తే, సమస్య తీవ్రమవుతుందని బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రేవంత్ వైఖరిని ఆమె తీవ్రంగా ఖండించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## పెనుకొండలో రైల్వే రోడ్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన కేంద్ర మంత్రి సోమన్న




పెనుకొండ (అనంతపురం) : శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ రైల్వే స్టేషన్ యార్డ్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జిని నేడు కేంద్ర రైల్వే, జలశక్తి శాఖల మంత్రి వి. సోమన్న ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు జాతికి అంకితము చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రైల్వే అజయ్ శర్మ, ఎన్ అమితేష్ కుమార్ , బెంగళూరు డివిజనల్ రైల్వే మేనేజర్, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్, వివిధ రైల్వే విభాగాలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు, రైల్వే ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ విశాఖ పర్యటన : నారా లోకేష్ పర్యవేక్షణ



అమరావతి : ఈనెల ఎనిమిదవ తేదీన ప్రధాని నరేంద్రమోడీ విశాఖలో పర్యటించనున్నారు. ఈ పర్యటన కోసం ఏర్పాటు పనులను మంత్రి నారాలోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. దీంతో నేడు లోకేష్ ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సభకు సుమారుగా రెండు లక్షల మంది వస్తారని అంచనా. దీంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లకు, భద్రతకు సంబంధించి అధికారులతో లోకేష్ ఈ సమీక్షా సమావేశంలో చర్చించనున్నారు. కాగా, 8వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో నేవల్ వైమానిక స్థావరం ఐఎన్ఎస్ డేగాకు మోడీ చేరుకుంటారు. ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బహిరంగ సభ జరిగే ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండుకు చేరుకుంటారు. దత్త ఐలాండ్ నుంచి ఏయూ గ్రౌండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించే విధంగా ప్రభుత్వం షెడ్యూల్ ఫిక్స్ చేసింది. ఈ రోడ్ షోలో సుమారు 60 వేల మంది పాల్గొననున్నారు. దాదాపు కిలోమీటరున్నర దూరం ఓపెన్ టాప్ వాహనంపై ప్రధాని రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షోలో ప్రధాని మోడీ వెంట ఏపీ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉంటారు. పుడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, నక్కపల్లి దగ్గర బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణాలకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ భారీ ప్రాజెక్టుల వల్ల రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రానున్నాయి. దీంతో ప్రభుత్వం మోడీ పర్యటనపై ఫోకస్ పెట్టింది.

## శ్రీశైలం మల్లన్న స్పర్శదర్శనంలో మార్పులు



ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో మల్లన్న స్పర్శదర్శనంపై దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ ఇకమీదట ప్రతి శనివారం, ఆదివారం, సోమవారం ప్రభుత్వ సెలవు రోజుల్లో రోజుకు రెండు విడతలుగా మాత్రమే స్పర్శ దర్శనం కల్పించనున్నారు. రద్దీ రోజుల్లో ప్రతి విడతకు 500 టికెట్లు మాత్రమే అందుబాటులో దేవస్థానం ఉంచనుంది. ఈ సమయంలో ఉదయం 7:30 గంటలకు.. తిరిగి రాత్రి 9 గంటలకు మాత్రమే శ్రీస్వామివారి స్పర్శ దర్శనం కల్పించనున్నారు. అయితే, శ్రీశైలంలో ఇకపై భక్తుల రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఆ మధ్యే ఈవో ఎం.శ్రీనివాసరావు ప్రకటించిన విషయం విదితమే. శని, ఆది, సోమవారాలు పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలివేస్తూ గతంలో దేవస్థానం ప్రకటించిన విషయం విదితమే. కాగా భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ అధికారులతో చర్చించి స్పర్శ దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించాలనే నిర్ణయానికి వచ్చినట్టు ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు

## పింఛన్ల తనిఖీ

### వికలాంగులు, మెడికల్ కోటాపై దృష్టి -ఉత్తర్వులు జారీ



అమరావతి బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ , వికలాంగుల పింఛన్ల తనిఖీలు, పునర్విచారణ కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 8,18,900మంది మెడిక్, వికలాంగుల పింఛన్లు తీసుకుంటున్న వారు ఉండగా, వీరందరిని ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా టీమ్‌లను నియమించింది. పెన్షన్ వెరిఫికేషన్‌లో బోగస్ లేదా ఫేక్ సర్టిఫికెట్‌తో అర్హత లేకుండా పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించి వారిని పింఛన్ జాబితాలోనుంచి తొలగించనున్నారు. మెడికల్ పింఛన్లు తీసుకునే వారి జాబితాలో చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితం చేసే పక్షపాతం, తీవ్రమైన కండరాల బలహీనత కేసులు, ప్రమాద బాధితులు వీల్ చైర్‌కే పరిమితమైనవారు ఈ కేటగిరిలోకి వస్తారు. వీరితో పాటు మల్టిడిపార్మిటి లెప్రసీ వారిని కూడా వెరిఫికేషన్ చేస్తారు. మెడికల్ ఫింఛన్ దారులను వారి ఇంటివద్ద మెడికల్ టీమ్ తనిఖీలు చేస్తుంది. వీరితో పాటు వికలాంగుల పింఛన్లు తీసుకునే వారిలో లోకోమోటార్/ఆర్థోఫెడిక్ హ్యాండిక్యాప్డ్, దృష్టిలోపం, వినికిడి లోపం, మెంటల్ రిటార్డేషన్, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం ఉన్న వారు ఈ కేటగిరిలోకి వస్తారు. ఇంటింటింకి వచ్చిన వెరిఫికేషన్ టీమ్ పింఛన్‌దారులను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించనున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, డిస్ట్రిక్ ఆసుపత్రులు, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు వీటిలో ఏది దగ్గర్లో ఉంటే అందులో వెరిఫికేషన్ చేయిస్తారు. మెడికల్ పింఛన్ దారులను తనిఖీ చేసే టీమ్‌లో ఆర్థోపెడీషియన్, జనరల్ పిజీషియన్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసరు, డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. వినికిడి లోపం ఉన్న పెన్షన్ దారులను ఇఎన్‌టి స్పెషలిస్ట్, సీనియర్ మెడిక్ ఆఫీసరు పాయింట్ ఆఫ్ వెరిఫికేషన్, పాయింట్ ఆఫ్ వెరిఫికేషన్ మెడికల్ సూపరింటెండెంట్, డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. దృష్టిలోపం ఉన్న వారిని ఇఎన్‌టి, సీనియర్‌మెడికల్ ఆఫీసరు, పాయింట్ ఆఫ్ వెరి మెడికల్ సూపరింటెండెంట్, డిజిటల్ అసిస్టెంట్లు పరీక్షస్తారు. బహుళ వైకల్యం ఉన్న పింఛన్ దారులను ఆర్థోపెడీసియన్, ఇఎన్‌టి స్పెషలిస్ట్, మానసిక వైద్యుడు, కంటి వైద్య నిపుణుడు, సీనియర్ మెడికల్ ఆఫీసరు, పాయింట్ వెరిఫికేషన్ మెడికల్ సూపరింటెండెంట్ , డిజిటల్ అసిస్టెంట్ సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీమ్‌లను ఏర్పాటు చేస్తారు. తనిఖీల సమయంలో 18 ప్రశ్నలకు పించన్ దారునినుంచి సమాధానాలు రాబట్టాల్సి ఉంటుంది.

# దేశీయ ప్రయాణికులకు ఇంటర్‌నెట్

### విమానంలోనూ వైఫై
### 2025 జనవరి 1 నుంచి అందుబాటులోకి తెచ్చిన ఎయిర్ ఇండియా
### దేశంలో మొట్టమొదటిసారి



దేశీయ ప్రయాణం కోసం విమానం ఎక్కుతున్నామంటే మన మొబైల్ ఫోన్లో ఫ్లైట్ మోడ్ ఆన్ చేయాల్సిందే. నో సిగ్నల్స్.. నో ఇంటర్‌నెట్... సెల్‌ఫోన్‌ని మడిచి లోపల పెట్టుకోవాల్సిందే. ఇది ఒకప్పటి మాట. కానీ ఇకమీదట... విమానంలో ప్రయాణిస్తూ ఇంటర్‌నెట్ ద్వారా సినిమాలు చూడొచ్చు. మీ బంధువులు, స్నేహితులతో వీడియో కాల్స్ మాట్లాడొచ్చు. ఆఫీస్ పని చేసుకోవచ్చు. ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టింది ఎయిర్ ఇండియా. దేశీయ విమాన ప్రయాణికులకు కొత్త ఏడాదిలో సరికొత్త కానుక అందిస్తోంది ఎయిర్ ఇండియా. దేశంలోనే మొట్టమొదటిసారిగా.. తమ విమానాల్లో ప్రయాణించే దేశీయ ప్రయాణికులకు వైఫై ద్వారా జనవరి 1 నుంచి ఈ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ప్రారంభ ఆఫర్‌లా ఈ సదుపాయాన్ని కొంతకాలం ఉచితంగా అందిస్తోంది. ప్రస్తుతానికి కొన్ని సర్వీసులకే పరిమితమైన ఈ సౌకర్యం త్వరలో ఎయిర్ ఇండియాలోని అన్ని విమానాల్లోనూ అందుబాటులోకి తీసుకొస్తారట. ఒకరు ఒకే సమయంలో ఒకటికంటే ఎక్కువ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటివాటితోనూ కనెక్ట్ కావొచ్చు. ఇప్పటికే ఎయిర్‌ఇండియా న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వెళ్లే విదేశీ విమానాల్లో పైలట్ ప్రోగ్రామ్‌గా ఈ సదుపాయం అందిస్తోంది.

### ఎయిర్ ఇండియా వైఫై ఇలా..

ఈ సౌకర్యం వినియోగించుకోవాలంటే ప్రయాణికులు వైఫై ఆన్ చేసి, సెటింగ్స్‌లో 'ఎయిర్ ఇండియా వైఫై నెట్‌వర్క్' ఎంపిక చేసుకోవాలి. ఎయిర్ ఇండియా పోర్టల్‌కు వెళ్లాక పీఎన్ఆర్ వంటి వివరాలు ఇవ్వాలి. ఆ తరవాత ఇంటర్‌నెట్ సేవలు వాడుకోవచ్చు.

ఏయే విమానాల్లో..?

అంతర్జాతీయ ప్రయాణికుల కోసం ఎయిర్‌బస్ ఎ350, బోయింగ్ 787-9, ఎంపికచేసిన ఎ321 నియో నియో విమానాలు

### విమానంలో నెట్ ఎలా?

భూమ్మీద నెట్ వాడాలంటే మన చేతిలో ఒక ఫోనో ల్యాప్‌టాపో ఉండి.. సమీపంలో సెల్ టవర్ ఉంటే సరిపోతుంది. కానీ విమానం అలా కాదు కదా. విమానాల్లో వైఫై ద్వారా ఇంటర్‌నెట్ రావాలంటే 2 రకాల పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. భూమిపై ఉండే సెల్ టవర్లు. దీన్నే ఎయిర్ టు గ్రౌండ్ (ఏటీజీ) టెక్నాలజీ అంటారు. ఇక రెండోది శాటిలైట్ ఆధారిత కనెక్షన్. ఈ రెండూ పనిచేయాలంటే విమానం లోపలా, బయటా ప్రత్యేక యాంటెనాల వంటి కొన్ని పరికరాలు అమర్చాలి. వైఫై లేనప్పుడు మన సమీపంలో ఎవరికైనా నెట్ కావాలంటే ఏం చేస్తాం? మన దగ్గర ఉన్న స్మార్ట్ ఫోన్లో హాట్‌స్పాట్ ఆప్షన్ ఆన్ చేసి నెట్ ఇస్తాం. మన ఫోన్ మరొకరికి హాట్ స్పాట్‌లా ఎలా మారుతుందో.. యాంటెనాలూ, సర్వర్లు, రౌటర్ల వంటి వాటితో ఉన్న విమానం వందలాది మంది ప్రయాణికులకు ఒక హాట్ స్పాట్‌లా మారిపోతుంది.

### సెల్ టవర్ సిగ్నల్స్

ఈ సిగ్నళ్లు అందుకోడానికి విమానం కింది లేదా అడుగు భాగంలో యాంటెనాలు ఏర్పాటు చేస్తారు. విమానం భూమి మీద బయలుదేరగానే ఆ యాంటెనాలు.. సమీపంలోని సెల్ టవర్ల నుంచి సిగ్నళ్లు అందుకుంటాయి. ఆ సిగ్నళ్లు క్యాబిన్ సర్వర్‌కు, అక్కడి నుంచి రౌటర్‌కు వెళ్తాయి. అక్కడి నుంచి ప్రయాణికులకు వెళ్లి ఇంటర్‌నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాయి.

### శాటిలైట్ సిగ్నల్స్

సెల్ టవర్ల ద్వారా సిగ్నల్ అందు తున్నంతసేపూ ఎలాంటి ఇబ్బందీ ఉండదు. సముద్రాలు, ఎడారి ప్రాంతాల వంటి వాటి పైనుంచి వెళ్లేటప్పుడు సెల్ టవర్ సిగ్నళ్లు అందవు. శాటిలైట్ సిగ్నళ్ల సాయం కావాల్సిందే. ఇందుకోసం విమానం పై భాగంలో యాంటెనా లు ఏర్పాటుచేస్తారు. అవి తమకు అత్యంత సమీపంలోని శాటిలైట్‌తో అనుసంధానమువుతాయి. ప్రయాణికుల ఫోన్లు, ల్యాప్‌టాపుల వంటివి విమాన క్యాబిన్‌లో ఉండే వైఫై యాంటెనాకు కనెక్ట్ అవుతాయి. ఆ పరికురాల నుంచి ఈ యాంటెనాలకు వచ్చే సిగ్నళ్లు విమానంలోని సర్వర్‌కు వెళ్తాయి. విమానం పైన ఉండే యాంటెనా ద్వారా ఆ సిగ్నళ్లు శాటిలైట్‌కు వెళతాయి. శాటిలైట్ వాటిని భూమిపై ఉండే స్టేషన్ లేదా టెలిపోర్టుకు పంపితే అక్కడి నుంచి తిరిగి సిగ్నళ్లు శాటిలైట్‌కు అందుతాయి. వాటిని విమానానికి పంపుతుంది శాటిలైట్. శాటిలైట్ సిగ్నళ్లు విమానంలోకి క్యాబిన్ సర్వర్‌కు, అక్కడి నుంచి రౌటర్‌కు వెళ్తాయి. అలా ప్రయాణికులు నెట్ వాడుకోవచ్చు.

### ఏటీజీ - శాటిలైట్

ఏటీజీ ద్వారా ఇంటర్‌నెట్ అంటే చాలా పరిమితులు ఉంటాయి. అంతరాయాలు ఎక్కువ, స్పీడు కూడా తక్కువ ఉండొచ్చు. కానీ, శాటిలైట్ కనెక్షన్ ద్వారా ఇంటర్‌నెట్‌లో అంతరాయాలు తక్కువని, స్పీడు కూడా ఎక్కువని అంతర్జాతీయ విదేశీ ప్రయాణికుల అనుభవాలు చెప్తున్నాయి.

### 2003లో మొదటిసారిగా...

2003 జనవరి 15న జర్మనీకి చెందిన లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ మొట్టమొదటగా తమ అంతర్జాతీయ విమానంలో ప్రయాణికులకు ఇంటర్‌నెట్ అందించింది. దేశీయ విమాన ప్రయాణికులకు (2013లో) ఇంటర్‌నెట్ అందించిన మొదటి సంస్థ అమెరికాకు చెందిన జెట్ బ్లూ. ప్రపంచంలో ప్రస్తుతంవైఫై ద్వారా ఇంటర్‌నెట్ అందిస్తున్న కొన్ని విమానయాన సంస్థలు నార్వేజియన్ ఎయిర్‌లైన్స్, ఫిలిప్పీన్స్ ఎయిర్‌లైన్స్, ఫిజి ఎయిర్‌వేస్, జెట్ బ్లూ, ఎమిరేట్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్, ఖతార్ ఎయిర్‌వేస్, డెల్టా ఎయిర్‌వేస్, మొదలైనవి. 'ప్రయాణాల్లో ఇప్పుడు 'కనెక్టివిటీ' తప్పనిసరి అవసరమైపోయింది. కొంతమంది సరదాకోసం, షేరింగ్ కోసం ఇంటర్‌నెట్ వాడితే, మరికొందరు తమ వృత్తి, వ్యాపార అవసరాల కోసం వాడుతుంటారు. ఎయిర్ ఇండియా ఈ సదుపాయం తీసుకొచ్చి విమానాల్లో సరికొత్త ప్రయాణ అనుభూతి అందిస్తోంది.

# యుద్ధభూమిలో రక్తమోడుతున్న రష్యా

### రోజుకు 1,180 మంది సైనికుల మరణాలు
### గత ఏడాది ఏకంగా 4,30,000 మంది రష్యన్ సైనికుల దుర్మరణం



గుడ్లురిమి చూస్తూ పొరుగుదేశం ఉక్రెయిన్‌పైకి దురాక్రమణ జెండాతో దూసుకొచ్చిన రష్యా ఇప్పుడు యుద్ధభూమిలో నెత్తురోడుతోంది. రష్యా సేనలు రక్తమోడుతున్నా పుతిన్ పటాలానికి పెద్దగా ఒరిగిందేమీ లేదని యుద్ధ విశ్లేషకులు తాజాగా ప్రకటించారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా దళాలు 2024 సంవత్సరంలో భారీ మూల్యం చెల్లించుకున్నాయని, ఏకంగా 4,30,790 మంది రష్యా సైనికులు అంటే రోజుకు 1,180 మంది సైనికులు రణక్షేత్రంలో ప్రాణాలు పోగొట్టుకున్నారని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే యుద్ధరంగ మేథోసంస్థ 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ వార్'తాజాగా వెల్లడించింది. యుద్ధం మొదలవడానికి ముందు, ఆ తర్వాత ఆయా ప్రాంతాల్లోని వీడియో ఫుటేజీలు, భౌగోళిక మార్పులకు సంబంధించిన ఉపగ్రహ ఛాయాచిత్రాలను విశ్లేషించి సంస్థ ఈ అంచనాకు వచ్చింది. గత ఏడాది ఒక్క నవంబర్ నెలలోనే 45,720 మంది రష్యా సైనికులు చనిపోయారు. డిసెంబర్‌లో ఏకంగా 48,670 మంది మృతిచెందారని సంస్థ పేర్కొంది. "యుద్ధం మొదలైననాటి నుంచి చూస్తే దురాక్రమణకు గతేడాది రష్యా సైన్యం భారీ మూల్యం చెల్లించుకుంది. రష్యా ఆయుధాలు, డ్రోన్లు, యుద్ధట్యాంక్‌లు, సైనికులను అంతంచేశాం"అని ఉక్రెయిన్ కమాండర్ ఇన్ చీఫ్ ఒలెస్కాండర్ సిర్‌స్కీ చెప్పారు.

### కొన్ని గ్రామాల నుంచి తిరుగుముఖం

గత ఏడాది తూర్పు ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ప్రాంతంలోని 4,168 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోని భూభాగాన్ని రష్యా ఆక్రమించు కుంది. అయితే ఉక్రెయిన్ బలగాల నుంచి తీవ్రస్థాయిలో ప్రతిఘటన ఎదురవడంతో కొన్ని గ్రామాల నుంచి రష్యా సేనలు వెనుతిరిగాయి. ఈ గ్రామాల విస్తీర్ణం ఉక్రెయిన్ మొత్తం విస్తీర్ణంలో 0.69 శాతం ఉండటం గమనార్హం. 31,000 జనాభా ఉన్న కురకోవ్‌తోపాటు అవ్‌దీవ్కా, సెలిడోవ్, వులేదార్‌లు రష్యా వశమయ్యాయి. అవ్‌దీవ్కాను ఆక్రమించడానికి రష్యా చెమటోడ్చింది. అవ్‌దీవ్కా ఆక్రమణకు రష్యాకు నాలుగు నెలలు, సెలిడోవ్, కురకోవ్‌ల ఆక్రమణకు రెండు నెలల సమయం పట్టింది. ఇంతచేసినా వీటి గుండా మరింతగా ఉక్రెయిన్ భూభాగంలోకి చొచ్చు కుపోయే అవకాశం రష్యాకు దక్కలేదు. ఇంత నెమ్మదిగా ముందుకు సాగుతున్న రష్యాకు ఒక్క డోనెట్స్క్ ఆక్రమణకే మరో రెండు సంవత్సరాల సమయం పట్టొచ్చు. ఈ లెక్కన మొత్తం ఉక్రేయిన్‌పై ఆధిపత్యం సాధించాలంటే ఇంకెంత కాలంపడుతుందో మరి.

### రోజుకు 28 చదరపు కి.మీ.ల ఆక్రమణ

గత ఏడాది నవంబర్‌లో అధిక సైన్యంతో రష్యా ఆక్రమణ స్థాయిని పెంచింది. దీంతో అక్టోబర్‌లో రోజుకు 14 చదరపు కి.మీ.లుగా ఉన్న ఆక్రమణ స్థాయి నవంబర్‌కొచ్చేసరికి రెట్టింపైంది. అంటే రోజుకు 28 చదరపు కి.మీ.లకు పెరిగింది. అయితే డిసెంబర్‌లో ఉక్రెయిన్ సేనల ప్రతిఘటన పెరగడంతో రష్యా బలగాలు కాస్తంత నెమ్మదించి రోజుకు 18 చదరపు కి.మీ.ల స్థాయిలోనే ఆక్రమించుకోవడడం మొదలెట్టాయి. అయినాసరే డిసెంబర్ 29వ నాటికి లెక్కేస్తే ఏకంగా 2,100 మంది రష్యా సైనికులను మట్టుబెట్టామని ఉక్రెయిన్ పేర్కొంది. డిసెంబర్ 19వ తేదీన 191 చోట్ల భీకర యుద్ధం జరిగిందని ఒలెక్సాండర్ చెప్పారు.

### వేల సైనిక వాహనాలు ధ్వంసం

రష్యాకు చెందిన వేల సైనిక వాహనాలను ఉక్రెయిన్ ధ్వంసంచేసింది. 3,689 యుద్ధట్యాంక్‌లను పేల్చేసింది. 13,000 యుద్ధట్యాంక్ మందుగుండును నాశనంచేసింది. "సముద్రజలాల్లో ఐదు రష్యా యుద్ధనౌకలను దాడిచేసి ముంచేశాం. 458 చిన్నపాటి యుద్ధ పడవలను పేల్చేశాం"అని ఉక్రెయిన్ నేవీ విభాగం తెలిపింది. "మిత్రదేశం ఉత్తరకొరియా నుంచి రప్పించిన సైనికులను రణరంగంలోకి పంపినా లాభంలేకుండా పోయింది. ఉ.కొరియా సైనికుల్లో పావు శాతం మంది ప్రాణంతీశాం. ఒక్క కురస్క్ రీజియన్‌లో 3,000 మందిని మట్టుబెట్టాం. వారిని సజీవంగా పట్టుకోవడం కుదరట్లేదు. చిక్కే అవకాశమున్న వాళ్లను తోటి రష్యన్లే ముఖాలు కాల్చేసి చంపేస్తున్నారు"అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల ప్రకటించారు.

### సైన్యంలోకి మరింతగా జనం

ఉపాధి, మెరుగైన జీవనం కోసం అనధికారికంగా రష్యాలోకి చొరబడుతున్న శరణార్థులు, వలసదారులను ఈ ఏడాది ఏప్రిల్‌కల్లా పంపేస్తానని పుతిన్ చెప్పారు. అయితే రష్యా సైన్యంలో చేరితే మాత్రం వారికి చట్టబద్ధంగా ఇక్కడే ఉండనిస్తామని పుతిన్ ప్రభుత్వం చెబుతోంది. దీంతో సైన్యంలోకి ఎక్కువ మంది చేరుతారని, వాళ్లందర్నీ ఉక్రెయిన్ యుద్ధక్షేత్రంలోకి తరలించాలని ప్రభుత్వం ఆశిస్తోంది. చమురు అమ్మకాలతో వస్తున్న అధిక లాభాలను యుద్ధం కోసం రష్యా ఖర్చుచేస్తోంటే, పశ్చిమదేశాలు అందిస్తున్న ఆయుధాలు, ఆర్థికసాయంతో ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోంది. లక్షలాది శ్రామికశక్తి లోటుతో రష్యా ఆర్థికవ్యవస్థ పలచబారుతుంటే, ప్రాణభయంతో కోట్లాది మంది ఉక్రేనియన్లు పోలండ్, హంగేరీ, రొమేనియా, స్లోవేకియా తదితర దేశాలకు వలసపోతూ దేశాన్ని 'తక్కువజనాభాగల దేశం'గా మార్చేస్తున్నారు. ఇలాంటి యుద్ధం ఇంకెంతకాలం కొనసాగుతుందో మరి.

# సింహాల ఆవాసంలో 5 రోజులు

### ప్రాణాలతో బయటపడ్డ ఎనిమిదేళ్ల బాలుడు



అడవి మధ్యలో చిన్న పిల్లాడు.. చుట్టూ గర్జించే సింహాలు.. ఘీంకరించే ఏనుగులు. జంగిల్ బుక్‌లోని మోగ్లీ గుర్తొస్తున్నాడు కదూ! అది కల్పిత కథ. నిజ జీవితంలో అంతకు మించిన సాహసాన్ని చేశాడు జింబాబ్వేకు చెందిన ఎనిమిదేళ్ల బాలుడు. ఐదురోజులపాటు క్రూర మృగాల ఆవాసంలో బతికాడు. ఈ ఆధునిక మోగ్లీ పేరు.. టినోటెండా పుదు. పండ్లు తింటూ.. చెలిమల్లో నీళ్లు తాగుతూ.. జింబాబ్వేలోని మాటుసడోనా గేమ్ పార్క్.. టెనోటెండా పుదు ఇంటికి 23 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఎందుకు? ఎలా? వెళ్లాడో తెలియదు. ఒక్కసారి అడవిలోకి వెళ్లాక బయటపడటానికి మార్గం తెలియలేదు. అయితేనేం అధైర్య పడలేదు. బతికేందుకు అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. అడవి పండ్లు తింటూ ఆకలి తీర్చుకున్నాడు. ఎండిపోయిన నదీ తీరాల వెంబడి.. కర్రలతో చిన్న చిన్న చెలిమెలు తవ్వి వచ్చిన నీటితో దాహం తీర్చుకుని ప్రాణాలు నిలుపుకొన్నాడు. రాత్రిపూట రాతి బండలపై నిద్రపోయాడు. మరోవైపు కనిపించకుండా పోయిన బాలుని కోసం ఊరంతా వెదికిన తల్లిదండ్రులు చివరకు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్థానిక బృందాలతో కలిసి సెర్చ్ పార్టీ ప్రతిరోజూ డ్రమ్ములు మోగిస్తూ బాలుడిని పట్టుకోవడానికి విఫల ప్రయత్నాలు చేసింది. నాలుగురోజులపాటు వెదికి ఆశలు వదులుకుంది. చివరి అవకాశంగా 5వ రోజు పార్క్ రేంజర్లు వాహనంపై అడవిమొత్తం గాలించడం మొదలుపెట్టారు. వాహనం శబ్దం విన్న బాలుడు అరుస్తూ పరుగెత్తుకుంటూ వచ్చాడు. కానీ అప్పటికే అక్కడినుంచి దూరంగా వచ్చేశారు. చివరకు తడిగా ఉన్న ఓ ప్రాంతంలో చిన్న చిన్న తాజా పాదముద్రలు కనిపించడంతో బాలుడు ఇక్కడే ఉంటాడని భావించారు. వాహనాన్ని వెనక్కి తిప్పివెళ్లారు. ఎట్టకేలకు పుదుని కనిపెట్టగలిగారు.

### ప్రశంసల వర్షం..

జింబాబ్వే పార్క్స్ అండ్ వైల్డ్ లైఫ్ మేనేజ్ మెంట్ అథారిటీ ప్రకారం ఆఫ్రికాలో అత్యధిక సింహాలున్న పార్క్ అదే. ప్రస్తుతం అక్కడ 40 సింహాలున్నాయి. 1,470 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ఉద్యానవనం సింహాల తోపాటు జీబ్రాలు, ఏనుగులు, హిప్పోలు,జింకలకు నిలయంగా ఉంది. అలాంటి పార్క్ నుంచి ప్రాణాలతో బయటపడటం అసాధ్యం. కానీ ఎంతో ధైర్యంతో ప్రాణాలతో బయటపడ్డ బాలుని స్టోరీని.. స్థానిక ఎంపీ ముట్సా మురోంబెడ్జి ఎక్స్‌లో పంచుకున్నారు. పుదు ధైర్యసాహసాలపై సోషల్ మీడియాలో ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కుప్పకూలిన తీర రక్షక దళ హెలికాప్టర్



గాంధీనగర్ : భారత తీర రక్షక దళం (ఐసిజి)కి చెందిన హెలికాప్టర్ ఆదివారం మధ్యాహ్నం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సిబ్బంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 12.10 నిమిషాలకు ఈ ప్రమాదం జరిగిందని పోర్‌బందర్ ఎస్‌పి తెలిపారు. వివరాల ప్రకారం.. ముగ్గురు సిబ్బందితో ప్రయాణిస్తున్న ఐసిజికి చెందిన అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఎఎల్‌హెచ్) గుజరాత్‌లోని పోర్‌బందర్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా కూలిపోయింది. తీవ్రగాయాలైన సిబ్బందిని పోర్‌బందర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వారు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# నలుగురు మావోయిస్టులు, హెడ్ కానిస్టేబుల్ మృతి



రాయ్‌పూర్ : చత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు ఆదివారం ప్రకటించారు. ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్‌గార్డ్ (డిఆర్‌జి) ఓ హెడ్‌కానిస్టేబుల్ కూడా మరణించినట్లు తెలిపారు. నారాయణ్‌పూర్- దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం ఎన్‌కౌంటర్ జరిగింది. డిఆర్‌జి మరియు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) సంయుక్త బృందం మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపడుతుండగా ఎన్‌కౌంటర్ జరిగినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఎకె-47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ ఆర్) సహా ఆటోమేటిక్ ఆయుధాలను ఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు.

# పొగమంచుతో పది విమానాలు రద్దు



శ్రీనగర్ : పొగమంచు కారణంగా విజిబిలిటీ (దృశ్యమాన్యత) పడిపోవడంతో ఆదివారం పదివిమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. "శ్రీనగర్ విమానాశ్రయంలో ఆదివారం తెల్లవారుజామున విజిబిలిటీ 50 మీటర్లు ఉంది. ఇది విమానాలను ప్రభావితం చేస్తోంది. అన్ని విమానయాన సంస్థలు ఉదయం విమానాల కార్యకలాపాలను ప్రారంభించాయి. పదివిమానాలు రద్దయ్యాయి " అని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారి తెలిపారు. శనివారం కూడా దట్టమైన పొగమంచు కారణంగా పలు విమానాలు ఆలస్యం కాగా, మరికొన్నింటిని దారి మళ్లించిన సంగతి తెలిసిందే.

# మరో విఆర్ఎస్ వద్దు!

### కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే సంక్షోభం

### యాజమాన్యానికి బిఎస్ఎన్ఎల్ ఇయు లేఖ




న్యూఢిల్లీ : మరో దఫా స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని (విఆర్ఎస్) అమలు చేయడం వల్ల సంస్థ పూర్తిగా నిర్వీర్యమై పోతోందని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఇయు) హెచ్చరించింది. ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలు ఏమైనా వుంటే వెంటనే వాటిని ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బిఎస్ఎన్ఎల్ యాజమాన్యాన్ని కోరింది. వారు అనుసరించే విధానాల వల్లే బిఎస్ఎన్ఎల్‌లో సంక్షోభం నెలకొంటోందని విమర్శించింది. ప్రైవేటురంగ వ్యక్తులకు అనుకూలంగా వుండేలా బిఎస్ఎన్ఎల్‌ను ఒక పద్ధతి ప్రకారం నాశనం చేసేందుకు దారితీసేలా విధానాలను అనుసరిస్తున్నారని యూనియన్ విమర్శించింది. ఈ మేరకు సంస్థ చైర్మన్, ఎమ్‌డిలకు యూనియన్ లేఖ రాసింది. ఫైబర్ టు ది హోమ్ (ఎఫ్‌టిటిహెచ్) కనెక్షన్లను ఇవ్వడానికి, నిర్వహించడానికి తృతీయ పక్షాలను ఉపయోగించుకోవడానికి సిబ్బంది కొరత అని చెబుతున్నారని, మరోవైపు సంస్థకు నష్టాలు రావడానికి అధికంగా వున్న సిబ్బందే కారణమని చెబుతున్నారని, ఇలా యాజమాన్యం ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని విమర్శించింది. ప్రైవేటు టెలికం కంపెనీలు 5జి సేవలను అందిస్తుండగా, ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు 4జి సేవలను అమలు చేయడంలో కూడా నిరవధికంగా జాప్యం జరుగుతోందని వివరించింది. విఆర్ఎస్‌ను మరోసారి తీసుకువస్తే యువతకు ఉపాధి అవకాశాలు మృగ్యమవుతాయని పేర్కొంది. ఇక వీరందరూ ప్రైవేటు సంస్థల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాలని యూనియన్ పేర్కొంది. 2020లో మొదటిసారిగా విఆర్ఎస్ అమలు చేయడంతో దాదాపు 80వేల మంది ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఎంచుకున్నారు. ప్రైవేటు సంస్థలతో సమానంగా నాణ్యత గల సేవలు అందించడానికి వీల్లేకుండా బిఎస్ఎన్ఎల్ అనేక అడ్డంకులను ఎదుర్కొంటోందని ప్రభుత్వ రంగ సంస్థలపై పార్లమెంటరీ కమిటీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసింది. గతేడాది డిసెంబరులో ఈ కమిటీ పార్లమెంట్‌కు దీనిపై నివేదిక అందజేసింది. ల్యాండ్‌లైన్ కనెక్షన్ల వల్లే బిఎస్ఎన్ఎల్‌కు ప్రధాన ఆదాయం లభిస్తోంది. మొదటి విఆర్ఎస్ వల్ల ఈ సేవలు బాగా దెబ్బతిన్నాయని పేర్కొంది. ఇంకో కీలకమైన ఆదాయ వనరైన బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లను ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చారని పార్లమెంటరీ కమిటీ నివేదిక వివరించింది.

# మాదాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్: తెలంగాణలో అక్రమ నిర్మాణాలకు సంబంధించి కూల్చివేతలు కొనసాగుతున్నాయి. అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేపట్టిన భవనాలను హైడ్రా కూల్చివేస్తోంది. తాజాగా హైడ్రా.. నగరంలోని మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీ భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. అయ్యప్ప సొసైటీలో సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న ఆరు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. అయితే, అనుమతులు లేకుండా చేపట్టిన భవనంపై హైడ్రాకు పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు మార్లు అధికారులు హెచ్చరించినా బిల్డర్ మాత్రం పట్టించుకోలేదు. దీంతో, రంగంలోకి దిగిన హైడ్రా.. ఆదివారం నిర్మాణాన్ని నేలమట్టం చేసింది. ఇక, అంతకుముందు.. ఈ భవన నిర్మాణంపై స్థానికులు హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో, హైడ్రా రంగనాథ్ మాదాపూర్ లో పర్యటించారు. ఈ క్రమంలో? అక్కడ భవన నిర్మాణానికి అనుమతులు లేవని తేలడంతో రంగనాథ్ కూల్చివేతకు ఆదేశించారు. దీంతో, నేడు భవనాన్ని కూల్చివేశారు.

# కేంద్రంపై రైతుల ఐక్య పోరు

### ముగ్గురు మహిళా రైతులు మృతి- తోహానా, ఖనౌరిల్లో కిసాన్ మహా పంచాయత్‌కు పిలుపు

### దల్లేవాల్ ప్రాణాలు కాపాడేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలి: సంయుక్త కిసాన్ మోర్చా

### మహా పంచాయత్‌కు వెళ్తుండగా ప్రమాదం.. ముగ్గురు మహిళా రైతులు మృతి



న్యూఢిల్లీ: కేంద్రంపై రైతుల ఐక్య పోరుకు కిసాన్ మహా పంచాయత్ పిలుపునిచ్చింది. దేశంలో రైతాంగం పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ), చట్టపరమైన హామీ కోసం ఆందోళన చేస్తున్న రైతుల పట్ల కేంద్రంలోని మోడీ సర్కార్ తీరుపై ఎస్కేఎం నేతలు ధ్వజమెత్తారు. ప్రధాని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, అన్ని రైతు సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలు కాపాడే విషయంలో ప్రధాని మోడీ జోక్యం చేసుకోవా లని విజ్ఞప్తి చేశారు.గత కొన్ని రోజులుగా పోరుబాటలో ఉన్న రైతాంగం శనివారం హర్యానాలోని తోహానా, పంజాబ్‌లోని ఖనౌరిల్లో భారీ కిసాన్ మహా పంచాయత్ నిర్వహించింది. కనీస మద్దతు ధర కోసం 40 రోజులుగా దల్లేవాల్ నిరాహార దీక్ష చేస్తున్నారని, ప్రధాని తన నిరంకుశ వైఖరికి స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో చట్టానికి ఎవరూ అతీతులు కారని తెలిపారు. శంభు, ఖనౌరి సరిహద్దులో రైతుల ఆందోళనకు మహా పంచాయత్ సంఘీభావం తెలిపింది. ఐక్య కిసాన్ ఉద్యమంలో విశ్వాసాన్ని నింపింది. మహా పంచాయత్ రైతుల ఐక్యతకు పిలుపునిచ్చింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చిన ఈ మహా పంచాయత్ కార్యక్రమానికి తీవ్రంగా పడిపోయిన ఉష్ణోగ్రతలతో కూడిన ప్రతికూల వాతావరణం నేపథ్యంలో దట్టమైన పొగమంచు ఉన్నప్పటికీ పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారు.

### జాతీయ వ్యవసాయ, మార్కెటింగ్ విధానాన్ని అంగీకరించం

రైతుల మధ్య ఐక్యత పెరగాలని ఎస్కేఎం నేతలు స్పష్టం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (ఎన్‌పీఎఫ్ఎఎం)ను అంగీకరించబోమని, పది రోజుల్లోగా కేంద్ర వ్యవసాయ మంత్రికి లేఖ రాయాలని నిర్ణయించారు. 24 పంటలకు హర్యానా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర మోసమని రైతు నేతలు విమర్శించారు. ఈ కిసాన్ మహాపంచాయత్‌లో బికెయు రాకేష్ తికాయత్‌తో పాటు జోగిందర్ సింగ్ ఉగ్రహన్, దర్శన్‌పాల్, పి.కృష్ణ ప్రసాద్, రమీందర్ పాటియాలా, ఇంద్రజీత్ సింగ్, బాబా గుర్దీప్ సింగ్, సుఖ్ దేవ్ జమ్ము, రావుల వెంకయ్య, జగ్మతి సాంగ్వాన్ తదితరులు మాట్లాడారు. జనవరి 24న ఢిల్లీలో జరగనున్న ఎస్కేఎం జనరల్ బాడీ సమావేశంలో భవిష్యత్ ఆందోళనలను ప్రకటిస్తామన్నారు.

### కనీస మద్దతు ధర ప్రకటించే వరకూ దీక్ష : జగ్జీత్ సింగ్ దల్లేవాల్

కనీస మద్దతు ధర సాధించకుండా దీక్ష విరమించేది లేదని రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ అన్నారు. తన ప్రాణాల కంటే దేశంలోని రైతుల జీవితాల గురించే చింతిస్తున్నట్టు తెలిపారు. 40 రోజులుగా దీక్షలో ఉన్న రైతు నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్‌ను స్ట్రెచర్‌పై మహాపంచాయత్ వేదికపైకి తీసుకొచ్చారు. అక్కడి నుంచి రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. "ఆపదలో కొట్టుమిట్టాడుతున్న లక్షలాది మంది రైతుల జీవితాలతో పోల్చితే, నా ప్రాణం ముఖ్యం కాదు. ఇప్పటికే ఏడు లక్షల మంది రైతులు వ్యవసాయ రంగంలోని దుస్థితి కారణంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. వారి ఆత్మహత్యలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతుల ఆత్మహత్యల వివరాల్లోనూ ప్రభుత్వం దొంగ లెక్కలు వేస్తోంది. వాస్తవానికి ఏడు లక్షల మంది ఆత్మహత్య చేసుకుంటే, ప్రభుత్వ లెక్కలు మాత్రం నాలుగు లక్షలనే చెబుతున్నాయి" అని అన్నారు. ప్రభుత్వం ఎంత అణచివేత చర్యలను ప్రయోగించినా, తాము గెలుస్తామని స్పష్టం చేశారు. పోలీసులు తనను అరెస్టు చేసేందుకు చాలా సార్లు ప్రయత్నించారని, పంజాబ్, హర్యా నా నుంచి వందలాది మంది రైతుల ఆందోళన వద్దకు చేరుకుని మద్దతు తెలిపారని అన్నారు. మరోవైపు ఖనౌరి జరిగిన కిసాన్ మహా పంచా యత్‌లో భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

### రైతుల డిమాండ్స్

రైతులు పండించిన పంటలకు ఎంఎస్పీకి చట్టబద్ధ హామీతో పాటు, భూసేకరణ చట్టం-2013ని పునరుద్ధరించడం, వ్యవసాయ రుణాల మాఫీ, రైతులకు, రైతు కూలీలకు పింఛన్, స్మార్ట్ మీటర్ల రద్దు, రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఉపసంహరించుకోవడం వంటి డిమాండ్ల కోసం రైతులు ఆందోళన చేస్తున్నారు.

### కేంద్ర మంత్రి జోక్యం చేసుకోవాలి : పంజాబ్ మంత్రి గుర్మీత్ సింగ్

రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ జోక్యం చేసుకోవాలని పంజాబ్ వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుద్దియాన్ కోరారు. శనివారం జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర మంత్రి చౌహాన్ మాట్లాడారు. ఈ సమావేశానికి హాజరైన పంజాబ్ వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుద్దియాన్ ఆందోళన చేస్తున్న రైతులకు సంబంధించిన సమస్యను లేవనెత్తారు. ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలకడానికి ఆందోళన చేస్తున్న రైతులతో కేంద్రం ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.

### మహా పంచాయత్‌కు వెళ్తుండగా ప్రమాదం.. ముగ్గురు మహిళా రైతులు మృతి

పంజాబ్‌లోని భటిండా జిల్లా కోతా గురు గ్రామం నుంచి తోహానాలోని కిసాన్ మహా పంచాయత్‌కు వెళ్తున్న భారతీయ కిసాన్ యూనియన్ ఏక్తా (ఉగ్రహన్)కు చెందిన ముగ్గురు మహిళా రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 35 మందికి గాయాలు అయ్యాయి. మరణించిన వారిలో జస్బీర్ కౌర్, సర్బ్జిత్ కౌర్, బల్బీర్ కౌర్ ఉన్నారు. కిసాన్ ఉద్యమంలో అమరులైన వీరికి మహా పంచాయత్ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం అందించాలని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# ఎక్కడికి పోతున్నాం!




'గురుఃబ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వరా!' అని కదా మన పూర్వీకులు బోధించారు. మరిప్పుడు ఏం జరుగుతోంది! ధర్మాన్ని, భక్తిని, సంప్రదాయాన్ని గౌరవిస్తాము అని చెప్పేవారు వ్యవహరించే తీరుచూస్తే అసహ్యమేయడమే కాదు ఎటుపోతున్నాం మనం? అనే భయం కలుగుతోంది. బ్రహ్మ, విష్ణు మహేశ్వరులను పక్కన పెట్టి, కనీసం పెద్దలనే మర్యాద కూడా లేని ఒక మౌఢ్య సంస్కృతిలోకి ఈడ్చుకు పోవటాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇది భారతీయ సంప్రదాయం అని గొప్పలకుపోయే వాగాడంబరపు మూకల మూర?చేష్టల భాగోతం. ఎక్కడా ఇలాంటి వైపరీత్యాలను చూడము. ఒక గురువుతోని శిష్యుని కాళ్లు పట్టించే శిక్షకు ఒడిగట్టటాన్ని. కాళ్లు పట్టుకుని వేడుకోవాల్సినంత నేరం ఘోరం ఆ గురువుగారు ఏం చేశాడు! కొట్టాడా, తిట్టాడా, అవమాన పరిచాడా! సాధారణంగా బడిలో ఉపాధ్యాయులు చేసే పనే చేశాడు. ఎందుకు చదవలేదని నిలదీశాడు. నిలుచోబెట్టాడు. అడిగాడు. అంతే! ఇది ఎక్కడైనా జరుగుతుంది. కాకుంటే, ఆ పిల్లవాడు అయ్యప్పమాల వేసుకుని ఉన్నాడు. మాల వేసుకుని తరగతి గదికొచ్చేది చదువుకోసమే కదా! లేదంటే అక్కడ కూడా అయ్యప్పను కొలవడానికా! మాలధారణ చేసినవాడికి చదువు చెప్పడం, చదువు రాకపోతే నిలబెట్టడం నేరమా? రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణితం బోధిస్తూ ఒక విద్యార్థిని నిలబెట్టాడు. దీన్ని సాకుగా తీసుకుని మాలవేసుకున్న విద్యార్థిని నిలబెడతారా అని, ఆ ఉపాధ్యాయుడు దళితు డైనందున అతనిపై భక్తి ముసుగులో దాడిచేసి కక్షపూరితంగా బహిరంగంగా విద్యార్థి కాళ్లు మొక్కించడం, దుర్భాషలాడటం అత్యంత హేయమైన చర్య. ధర్మరక్షకులుగా చెప్పుకుంటూ గూండాయిజానికి పాల్పడడం దుర్మార్గం. ఇది గురు శిష్యం సంబంధాలపై తీవ్ర ప్రభావాన్ని చూపే దాడి. అంతేకాదు, దళితవర్గాల ఉన్నతిని, ఆత్మగౌరవాన్ని సహించలేని వారి వికృత చేష్ట. భక్తి ముసుగులో అల్లరిమూకలు దేశవ్యాపితంగానే ప్రజల మధ్య విద్వేషాలను, విభజనలను సృష్టించి, విధ్వంసాలకు పాల్పడుతు న్నారు. అందులో భాగంగానే మన రాష్ట్రంలో కూడా ఈ విష సంస్కృతికి బీజాలు వేస్తున్నారు. వీటిని చిన్న చిన్న ఘటనలుగానే చూస్తే, ముందు ముందు ఎదురయ్యే ప్రమాదాలను పసిగట్ట నట్టే లెక్క. ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచితంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసు కుంటే, వీరి కుసంస్కార పరంపర మనకర్థమవుతుంది. అధికారంలో ఉన్నవాళ్లెవరూ ఇలాంటి వాటిని ఖండించక పోవటాన్ని మనం గమనించాలి. క్రమక్రమంగా రాజ్యాంగపు ప్రజాస్వామిక విలువలపై జరుగుతున్న దాడి విస్తరించడం కనపడుతుంది. గురువులమీదే కాదు, భావ వ్యక్తీకరణలపైనా, పుస్తక రచనలపైనా, పుస్తక విక్రయాలపైనా, రచయితల, కవులపైనా తీవ్రమైన దాడులకు తెగబడుతున్న సంఘటనలు మనఇంటి ముందుకూ వచ్చేశాయి. నాడు పన్సారే, కల్బుర్గీ, గౌరీలంకేశ్‌లను హతమార్చారు. ఇప్పుడు ఏం రాయాలో, ఏం రాయవద్దో నిర్దేశిస్తూ హెచ్చరికలకు దిగుతున్నారు. ఈ మౌఢ్యం, మూర?త్వం చైతన్యయుతమైన తెలంగాణకు పాకిందని ఈ మధ్య జరిగిన కొన్ని ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ మధ్య బుక్‌ఫెయిర్‌లోని ఒక స్టాల్‌లో 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే!' పుస్తకం, దాన్ని ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు మరాఠీ, ఇంగ్లీష్ రచయిత కె. జమనాదాస్ 1991లో రాశాడు. ఆ పుస్తకం హిందువులకు వ్యతిరేకమయిందని, దీన్ని అమ్మటం నేరమని పెద్ద గలాటా చేసి స్టాల్ నిర్వాహకుడు 'వీక్షణం' సంపాదకులు వేణుగోపాల్‌పై దాడికి పూనుకోవడం, తర్వాత సామాజిక మాధ్యమంలో బెదిరింపులకు, తిట్లకు ఎగబడటం అత్యంత దారుణమైన విషయం. వైష్ణవాలయాలు శైవాలయాలుగా, శైవాలయాలు వైష్ణవాలయాలుగా, పాలకుల మతాచారాలను బట్టి మారిన చరిత్ర చదువరులకు తెలుసు. ధనాగారాలుగా ఉన్న ఆలయాలను వాటికోసం ధ్వంసం మొనర్చడమూ చరిత్రలో చూస్తాము. భిన్నమైన అభిప్రాయాల మధ్య వాదనలు, చర్చలు చేయడం సంప్రదాయంలో ఉంది. ఎవరివాదం వారికుంటుంది. కానీ నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో నాదే చలామణి కావాలని దాడులకు తెగ బడటాన్ని ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించకూడదు. ఇవి మత దురహంకారుల దుశ్చర్యలు. అంతకుముందు వరంగల్‌లో రచయితల చర్చాగోష్టిపైనా దాడిచేసి బెదిరించిన ఘటనా జరిగింది. భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవటం ఈ పదేండ్ల నుండి పెరగటమే కాక విస్తరిస్తోంది. అంతేకాదు, మొన్న స్వయానా మహారాష్ట్ర మంత్రి నితీష్‌రాణే బహిరంగసభలో మాట్లాడుతూ 'కేరళ రాష్ట్రం మినీ పాకిస్థాన్' అని అభివర్ణించడం పూర్తిగా విద్వేషాలను రెచ్చగొట్టడం కోసం చేసినవి. లౌకికవాదానికి, మత సామరస్యానికి నెలవుగా ఉన్న కేరళపై ఇలాంటి దేశద్రోహ వ్యాఖ్యలు చేయడం ఉన్మాద, విద్వేష శక్తులకు అలవాటైపోయింది. తెలంగాణ నేలపైకీ పాకుతున్న ఈ ఉన్మాదాన్ని చైతన్యయుతంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది.

# కార్పొరేట్లకు కట్టబెడుతూ...



అంబాని, అదాని, టాటా తదితర కార్పొరేట్ గ్రూపులకు రాష్ట్రంలో ఎక్కడ ఎంత కోరితే అంత భూమి ఇవ్వడానికీ, వారి కార్యకలాపాలకు అవసరమైన ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు అప్పగించడానికీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చూపుతున్న ఆసక్తి ఘోరంగా వుంది. గురువారంనాడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం చేసిన నిర్ణయాలు, శుక్రవారంనాటి ఎయిర్‌పోర్టులపై ముఖ్యమంత్రి సమీక్ష అనంతరం వెలువడిన ప్రకటన పరిశీలిస్తే తెలుగు గడ్డను కార్పొరేట్ల అడ్డాగా మార్చడానికి సర్కారు ఎంతగా తహతహలాడుతున్నదో బోధపడుతుంది. గత వైసిపి ప్రభుత్వం వేలకోట్ల రూపాయల అవినీతితో రాష్ట్ర ఖజానాకు లక్షల కోట్ల నష్టం కలిగించే రీతిలో అదాని విద్యుత్ కొనుగోలుకు సెకితో ఒప్పందం కుదుర్చుకోవడంపై చర్చ సాగుతూనే వుంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన హక్కులను కాలరాస్తూ పంప్డ్ స్టోరేజి పవర్ పేరిట అదానీ గ్రూపునకు భూపందేరం చేయడం, గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను హారతి పళ్లెంలో పెట్టి అప్పగించడం చూశాం. అంబానీ గ్రూపులో కీలకమైన పరిమళ్ నత్వానీని ఆ పార్టీ తరఫున రాజ్యసభకు సైతం పంపడం వంటి చర్యలతో గత ప్రభుత్వం కార్పొరేట్లకు ఎంతగా లొంగిపోయిందో అందరికీ తెలిసిందే! ఇప్పుడు టిడిపి కూటమి చేస్తున్న పందేరం, ప్రజల సంపదను కార్పొరేట్ల పరంచేయడానికి పడుతున్న తపన చూస్తుంటే ఇటువంటి విషయాల్లో ఈ రెంటి నడుమ ఎలాంటి తేడా లేదని స్పష్టమవుతోంది. పరస్పరం దూషించుకోవడంలో మాత్రమేగాక కార్పొరేట్ల సేవలోనూ ఎంతలా పోటీ పడుతున్నారో తేటతెల్లమవుతోంది. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం రిలయన్స్ సంస్థకు రాష్ట్రంలో 'ఎంత భూమి అవసరమైతే అంత భూమిని, ఎక్కడ కోరుకుంటే అక్కడ' కేటాయించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ సంస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల భూములు కేటాయించాలని ఇటీవల జరిగిన రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలోనే తీర్మానించుకున్నారు. మంత్రిమండలి ఆ ప్రతిపాదనను ఆమోదించేసింది. ప్రభుత్వ భూములైతే ఎకరాకు రూ.15 వేలు, రైతుల వద్ద నుంచి నేరుగా తీసుకుంటే ఎకరాకు రూ.30 వేలు వంతున 15 సంవత్సరాల కాలపరిమితితో లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఇతర పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత ప్రాతిపదికన భూములు కేటాయించాలని నిర్ణయించినట్లు మంత్రి సెలవిచ్చారు. విశాఖలో టిసిఎస్ ఏర్పాటుకు వీలుగా ఎపిఐఐసికి చెందిన మిలీనియం టవర్స్ ఎ, బి బ్లాకుల్లో 2.08లక్షల చదరపు అడుగులు కేటాయించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ప్రభుత్వంతో గత నవంబర్ 24న ఎంఓయు చేసుకుందని, 45 రోజుల్లో తమకు కావాల్సిన భూముల వివరాలు తెలిపితే అడ్వాన్స్ పొజిషన్ సౌకర్యం కూడా కల్పిస్తామంటూ అపర శిబి చక్రవర్తి లా అమాత్యవర్యులు గొప్పగా ప్రకటించారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి..యువతకు ఉపాధి కలగాలి..ఆ యా ప్రాంతాలు అభివృద్ధి కావాలి. పరిశ్రమలు, పోర్టులు, ఎయిర్ పోర్టుల వంటి మౌలిక వసతుల కల్పనకు భూమి కావాలి. తప్పదు. అయితే, పడావుగా పడివున్న భూములైతే అంతగా అభ్యంతరాలుండవు. కానీ రెండు- మూడు పంటలు పండే సుక్షేత్రాలను అభివృద్ధి పేరిట కార్పొరేట్లకు కట్టబెట్టడం సర్కారుకు తగని పని. వాటిపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలుదార్లు ఇతర ప్రజానీకాన్ని నిరాశ్రయుల్ని చేయడం దారుణం. ఎక్కడ ఎంత అడిగితే అంత భూమిని అడ్వాన్స్ పొజిషన్‌లో అప్పగిస్తామంటే కార్పొరేట్లు ఆగుతారా? పురాణాల్లో చెప్పినట్లు హిరణ్యాక్షుడి మాదిరిగా భూమిని చుట్ట చుట్టేయరా? సెజ్‌లు, పరిశ్రమలు, హబ్‌లు, ఇండస్టియల్ పార్కులంటూ లక్షల ఎకరాలు చేజిక్కించుకొని, బ్యాంకుల్లో కుదువబెట్టి అప్పులు ఎగ్గొట్టిన ప్రబుద్ధులెందరో ఉన్నారు. అయినా, ఏలినవారు కార్పొరేట్ల పట్ల తమ విధేయతను ఇలా చాటుకుంటున్నారు. ప్రజల సంపదను వారికి కట్టబెడుతున్నారు. దుర్విధానాలతో అగచాట్ల పాలై విసిగిపోయిన జనం ఎన్నికల్లో ఓ పార్టీని ఓడించి ఈ కూటమిని గెలిపించినా అవే విధానాలు కొనసాగుతున్నాయి. కనుక ఆ విధానాలపై పోరాడడం వాటిని ఓడించడమే ఏకైక మార్గం.